కీ॥శే॥ ఖండవెల్లి డేవిడ్ రాజ్ గారు
విశ్వంవాయిస్ మేనేజింగ్ డైరెక్టర్

విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

రిపోర్టర్స్ కావలెను
విశ్వంవాయిస్
PRESS
9246033999,7579339999
CALL NOW
WWW.VISWAMVOICE.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 46 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 24 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-

అరంగేట్రం అదిరింది

ప్రియాంక కల్పెట్టలో భారీ రోడ్ షో

వాయనాడ్ : కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న సమయం ఆసన్నమైంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా ప్రత్యక్ష రాజకీయా ల్లోకి అరంగేట్రం చేశారు. ఉప ఎన్నికలో పోటీ చేయనున్నారు. ఊహించినట్టే కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఆమె ఉపఎన్నికలో పోటీకి దిగారు. ఆమె అన్న, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ రాజీనామా చేయడం వల్ల ఈ స్థానానికి ఉప ఎన్నిక అవసరమైంది. ఇక్కడ ప్రియాంక గాంధీ అభ్యర్థిత్వాన్నిఏఐసీసీ ఇదివరకే ఖరారు చేసింది. 'దీనితో కొద్దిసేపటి కిందటే ఆమె తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కల్పెట్టలో రిట్నరింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, అన్న, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, భర్త రాబర్ట్ వాద్రా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఇతర పార్టీ నాయకులు ఆ సమయంలో ఆమె వెంట ఉన్నారు. వాయనాడ్ లోక్‌సభ స్థానం.. కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. 2009లో ఈ

మిగతా 2లో..

జమిలి ఎన్నికలు అంటే

అధ్యక్ష తరహా పాలన ?

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : భారతదేశ రాజ్యాంగంలో అధ్యక్షుడు పేరున పాలన సాగుతుంది. పాలించేది ప్రధానమంత్రి. ఆయన ప్రజల నుంచి వస్తారు. ఇది బ్రిటిష్ రాజ్యాంగం తరహాలోనిది. అక్కడ రాజు ఉంటారు. వారిని గౌరవ స్థానంలో ఉంచి ప్రధానమంత్రి వారి పేరిట పాలన చేస్తారు. ఇక అమెరికాలో అధ్యక్ష తరహా పాలన ఉంది. అలాగే చైనాలో అధ్యక్షుడే పాలకుడు. అక్కడ పూర్తి ఆధిపత్యంతో పాలన సాగుతుంది. ఇలా అనేక దేశాలు ఉన్నాయి. భారత్ మాత్రం దాదాపుగా ఎనిమిది దశాబ్దాలుగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఇదే తరహా పాలనా విధానం అవలంబిస్తోంది. అయితే జమిలి ఎన్నికల తరువాత అధ్యక్ష తరహా పాలన వస్తుందని పలువురు సందేహిస్తున్నారు. నిజంగా అలా జరుగుతుందా దానికి ఎంత వరకూ అవకాశాలు ఉన్నాయని కనుక చూస్తే ముందుగా జమిలి ఎన్నికల గురించి తీసుకుంటే దేశంలోని 28 రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలు కేంద్రంలోని లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ

మిగతా 2లో..

ఎంపీ సీట్లు 543 నుంచి 848

నార్త్ దే ఆధిపత్యం !

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : మరో రెండేళ్లలో లోక్ సభలో ఉన్న 543 ఎంపీ సీట్లు 543 ముంచి 848 దాకా పెరుగుతాయని అంటున్నారు. కొత్త నియోజకవర్గాలు పుట్టుకుని వస్తాయన్నమాట. అలా కనుక జరిగితే జనాభా ప్రాతిపదికన ఈ సీట్ల విభజన ఉంటుంది. అంటే జనాభా ఎక్కువ ఎక్కడ ఎక్కువ ఉంటే వారికి ఎక్కువ సీట్లు వస్తాయి. తక్కువ ఉన్న చోట తక్కువే. ఈ పరిణామంతో ఉత్తరాది రాష్ట్రాలకు భారీ లాభం కలుగుతుందని అంటున్నారు. అంతే కాదు 2026 తరువాత లోక్ సభ సీట్లు పెరిగితే కేంద్రంలో రాజకీయ ఆధిపత్యం పూర్తిగా ఉత్తరాది వారి చేతుల్లోకి పోతుంది అని అంటున్నారు. జనాభా నియంత్రణలో మంచి ఫలితాలు సాధించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు ఈ శిక్షనా అన్న చర్చ ఇపుడు బయల్దేరింది. మంచికి పోతే చెడునా అని అంటున్నారు. ఈ దేశంలో ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ వంటి వాటికే ఎక్కువ లాభం ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం

మిగతా 2లో..

ఉచితగ్యాసు 'పెద్ద తిరకాసు'

కూటమికి మేలేనా?

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం మార్గదర్శకాలు దరఖాస్తులు, అర్హులు

ఏడాదికి మూడు సిలిండర్లు.. తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా పథకం అమలు

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఈ నెల 31న రానున్న దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన 'ఉచిత వంట గ్యాస్' పథకానికి శ్రీకారం చుడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా గృహిణులకు ఏటా మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తామని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఎన్నికల కు ముందు హామీ ఇచ్చారు. ఇది బాగానే వర్కవుట్ అయింది. ఈ

మిగతా 2లో..

పవన్ 'పల్లె పండుగ' ?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు కూడా మంత్రిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన గ్రామీణ ప్రాంతాలను ప్రాతిపదికగా తీసుకుని పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. గతంలో ఒక్కరోజే 'గ్రామ సభల' పేరిట నిర్వహించిన కార్యక్రమం గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది. ప్రతి గ్రామంలోనూ సభలు నిర్వమించారు. 3300 పైచిలుకు గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా ఈ నెల 14న 'పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికి ఈ కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం పూర్తయింది. కానీ, కొన్నికొన్ని గ్రామాల్లో

మిగతా 2లో..

కోర్టుకెక్కిన జగన్ ఆస్తుల గొడవ

ఏమిటీ కంపెనీ యాక్ట్ క్లాజ్ - 59?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్న వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు ఆస్తులు పరంగా కూడా కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. ఇందులో భాగంగా సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన వాటలు షర్మిళకు ఇవ్వకూడదని జగన్ నిర్ణయించుకున్నట్లు కథనాలొసు న్నాయి. అవును... వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబలో ఆస్తి పంపకాల వ్యవహారం ఇప్పుడు మరింత హాట్ టాపిక్ గా మారిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వైఎస్ విజయమ్మ, షర్మిళకు వ్యతిరేకంగా నేషనల్ కంపెనీ ల ట్రైబ్యునల్ లో పిటీషన్ దాఖలు చేశారనే విషయం వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళ్తే... జాతీయ మీడియాలో వస్తోన్న కథనాల ప్రకారం... సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన

మిగతా 2లో..

ఏపీలో విద్యార్థులకు

లోకేష్ శుభవార్త !

అకౌంట్లలో డబ్బులు జమ

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో వాటికోసం విద్యార్థులు ఎంతోకాలం ఎదురుచూస్తున్నారు. అవి వచ్చిన తర్వాత కళాశాలల్లో ఫీజులు చెల్లిస్తా మని చెబుతున్నప్పటికీ వారు చదువుతున్న కళాశాల యాజమాన్యం మాత్రం ఫీజులు చెల్లించాల్సిందే అంటూ ఒత్తిడి చేస్తోంది. ఓవైపు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక.. మరోవైపు యాజమాన్యం ఒత్తిళ్ల మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారు. ఇటువంటి తరుణంలో ఏపీ మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ శుభవార్త చెప్పారు. విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

విద్యార్థులకు శుభవార్త అందుతుంది : ఈ సమస్యను పరిష్కరించేందుకు మంత్రి లోకేష్ మంత్రివర్గంతోపాటు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు. అతి

మిగతా 2లో..

ఉండాల్సింది గుడ్ బుక్ కాదు

గుండె బుక్ !

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం.. దాని నుంచి కోలుకునేలోపు పలువురు రాజ్యసభ సభ్యులు, కీలక నేతలు పార్టీకి బై బై చెప్పేసిన పరిస్థితి. ఈ విషయంలో చాలా మంది నేతలు క్యూలో ఉన్నారని.. ముహూర్తం కోసం చూస్తున్నారని.. మరికొంతమంది అవతలి పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ కోసం చూస్తున్నారని అంటున్నారు. అయినప్పటికీ జగన్ తన ధీమాలో తాను ఉన్నట్లు చెబుతున్నా.. ఈ జంపింగ్ పర్వాలు చినికి చినికి గాలివానగా మారి పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించే ప్రమాదం లేకపోలేదని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా వైసీపీ నేత, మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఈ సందర్భంగా ఆమె రాజీనామాకు సంబంధించిన ఓ లేఖ వైరల్ గా మారింది. అవును... వైసీపీకి మరో షాక్ తగిలిందనే చెప్పాలి. ఇందులో భాగంగా... ఆ

మిగతా 2లో..

అణిచివేయాలనుకుంటే తిరుగుబాటు తప్పదు!

ఇల్లపల్లిలో జరిగిన సంఘటనే ఇందుకు తార్కాణం.. ప్రజలు అవకాశం ఇచ్చారు సక్రమంగా పాలించండి మన్ననలు పొందండి

అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్య నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వేణు,కన్నబాబు,రాజా

అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్ : కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని,ఎన్డీఏ కూటమి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే తిరుగుబాటు తప్పదని జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ,కురసాల కన్నబాబు,రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.. బుధవారం నాడు అనపర్తి నియోజకవర్గం బలభద్రపురం ఎమ్మెస్సార్ కన్వెన్షన్ హాలు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేసే దిశగా వేసిన అడుగులలో భాగంగా పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,తూర్పుగోదావరి జిల్లా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, కాకినాడ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

అరంగేట్రం అదిరింది

నియోజకవర్గం కొత్తగా ఏర్పాటుకాగా.. అప్పటి నుంచి కాంగ్రెస్ జెండా మాత్రమే ఎగురుతోంది. 2009, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంఐ షానవాస్ గెలిచారు. 2019 నాటి ఎన్నికల్లో సందర్భంగా రాహుల్ గాంధీ ఎంట్రీ ఇచ్చారు. వాయనాడ్ నుంచి నాలుగు లక్షలకు పైగా ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ వాయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారాయన. అదే సమయంలో తన తల్లి సోనియా గాంధీ ఖాళీ చేసిన రాయ్‌బరేలీ నుంచీ గెలిచారు. దీనితో వాయనాడ్‌ను వదులుకోవాల్సి వచ్చింది. ఈ స్థానానికి రాజీనామా చేశారు. ఫలితంగా ఇక్కడ ఉప ఎన్నిక అవసరమైంది. నవంబర్ 13వ తేదీన ఇక్కడ పోలింగ్ షెడ్యూల్ అయింది. అదే నెల 23వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. వాయనాడ్, మహారాష్ట్రలోని నాందెడ్ లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 47 అసెంబ్లీ స్థానాలకూ అదే రోజున ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్ వేయడానికి మంగళవారం రాత్రే ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ వాయనాడ్‌కు చేరుకున్నారు. ఇక్కడి రిసార్ట్‌లో బస చేశారు. ఈ ఉదయం పార్టీ నాయకులు అందజేసిన నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం కల్పెట్టలో రోడ్ షో నిర్వహించారు.

సోదరి ప్రియాంక గాంధీపై రాహుల్ ఆసక్తికర వ్యాఖ్యలు

రాహుల్ గాంధీ వయనాడ్ అవసరాల కోసం ఉద్వేగభరితమైన ఛాంపియన్‌గా, పార్లమెంట్‌లో శక్తివంతమైన వాయిస్‌గా ప్రియాంక ఎదుగుతారన్నారు. వయనాడ్ ప్రజలకు తన హృదయంలో ప్రత్యేక స్థానం ఉందని.. వారికి తన సోదరి ప్రియాంక గాంధీ కంటే మెరుగైన ప్రతినిధిని తాను ఊహించలేనని తెలిపారు. కాగా... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 2024 లోక్ సభ ఎన్నికల్లో యూపీలోని రాయ్ బరేలీ తో పాటు, కేరళ లోని వయనాడ్ లోనూ విజయం సాధించారు. అనంతరం.. వయనాడ్ ఎంపీ పదవికి రాజీనామా చేశారు. ఈ సమయంలో వయనాడ్ లో ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు ప్రియాంకా గాంధీ.. సోమవారం ఢిల్లీలో మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. వయనాడ్ ఉప ఎన్నికలో మరోపక్క ప్రియాంక గాంధీపై భారతీయ జనతాపార్టీ తన అభ్యర్థిని ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. నవ్య హరిదాస్ ను ఎంపిక చేసింది. ఇదే సమయంలో.. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ తరుపున సత్యన్ మొకేరి పోటీ చేయనున్నారు. దీంతో.. ఈ ఉప ఎన్నికలో వయనాడ్ లో త్రిముఖ పోరు తప్పదని అంటున్నారు.

అధ్యక్ష తరహా పాలన ?

ఎన్నికలలో జాతీయ పార్టీలదే ప్రభావం ఉంటుంది. జాతీయ పార్టీల మధ్య సమరంతో ప్రాంతీయ పార్టీలు పూర్తిగా ఇరుకున పడతాయి. అంతే కాదు ఆ పార్టీలు ఉనికి కోసం ఏదో ఒక జాతీయ పార్టీతో పొత్తు కట్టాల్సి ఉంటుంది. లేకపోతే మనుగడకే ఇబ్బంది ఎదురవుతుంది. ఈ క్రమంలో జాతీయ పార్టీలే నెగ్గుతాయి. లేదా వారు నాయకత్వం వహించే కూటములే అధికారంలోకి వస్తాయి. దాంతో స్థానికంగా ప్రాంతీయ ఆకాంక్షలకు అవకాశం కానీ అధికారం కానీ బాగా తగ్గిపోతుంది అన్న చర్చ ఉంది. ఇక అధ్యక్ష తరహా పాలన అంటే దేశాధ్యక్షుడిని నేరుగా ప్రజలు ఎన్నుకోవడం అన్న మాట. అలా ఎన్నుకున్న తరువాత ఆయనే మంత్రివర్గాన్ని కేంద్రంలో ఏర్పాటు చేస్తారు. తాను సిఫార్సు చేసిన వారితోనే పాలన సాగుతుంది. అంటే ఇక్కడ అధ్యక్షుడు అత్యంత పవర్ ఫుల్ అన్న మాట. అయితే భారత్ లో అధ్యక్ష తరహా పాలన రావాలీ అంటే రాజ్యాంగం సవరణలు చేయాలి. కానీ భయాలు సందేహాలను మాత్రం చాలా మంది జమిలి ఎన్నికలను చూపించి చేస్తున్నారు. లేటెస్ట్‌గా చూస్తే సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ బీవీ రాఘవులు ఇదే మాటను చెప్పారు. దేశంలో చాలా పార్టీలు జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు. అయినా సరే బీజేపీ వాటినే నిర్వహించాలని చూస్తోంది. దానికి కారణం జమిలి ఎన్నికల అనంతరం అధ్యక్ష తరహా పాలన తీసుకుని రావాలన్నదే అని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే పాలిస్తాయని వాటిని మధ్యలో రద్దు చేసే అధికారం ఎవరికీ లేదని ఆయన అన్నారు. అది ప్రజాభిప్రాయాన్ని కాలరాయడమే అని కూడా అన్నారు. మొత్తానికి జమిలి ఎన్నికల మీద అయితే పెద్ద ఎత్తున విమర్శలు విభిన్నమైన వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది.

నార్త్ దే ఆధిపత్యం !

80 ఎంపీ సీట్లతో యూపీ రాజుగా ఉంది. ఆ సంఖ్య కాస్తా 143కి పెరుతుంది అని అంటున్నారు. అలాగే బీహార్ కి 40 ఎంపీ సీట్లు ఉంటే అది 79 అవుతుంది అని అంటున్నారు. అలాగే ఇతర ఉత్తరాది రాష్ట్రాలు కూడా లబ్ది పొందుతాయి. అదే సౌత్ ఇండియాలో చూసుకుంటే ప్రస్తుతం ఉన్న 129 ఎంపీ సీట్ల నుంచి 165కి పెరుగుతాయి అని అంటున్నారు. అంటే చాలా స్వల్పంగా అన్న మాట. తెలంగాణాలో ప్రస్తుతం 17 ఉంటే అవి 23కి, ఏపీలో 25 నుంచి 31కి అంటే జస్ట్ ఆరు సీట్లు మాత్రమే పెరుగుతాయన్న మాట. అలాగే కర్ణాటకలో 28 నుంచి 41కి, తమిళనాడులో 39 నుంచి 49కి పెరుగుతాయని అంటున్నారు. కేరళలో 20 సీట్లలో పెద్దగా పెరగవు అని అంటున్నారు. ఇక ఈ దేశంలో 1972లో జనాభా ప్రాతిపదికన లోక్ సభ సీట్ల పునర్వ్యవస్థీకరణ జరిగింది. మళ్ళీ 2026లో జనాభా ప్రాతిపదికగానే లోక్ సభ సీట్ల పునర్ వ్యవస్థీకరణ చేపడతారు. అదే కనుక జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు ఎంతో నష్టం జరుగుతుంది. దాంతో జనాభా ప్రాతిపదికన అన్న కొలమానం వద్దని దక్షిణాది రాష్ట్రాలు కోరుతున్నాయి. మరో వైపు ఏపీ సీఎం చంద్రబాబు అయితే ఎక్కువ మంది పిల్లలను కనాలని కోరుతున్నది కూడా ఇందుకోసమే అని అంటున్నారు. ఆయన భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని కూడా ఈ ఆలోచన చేస్తున్నారు. జపాన్ చైనా సహా చాలా దేశాలు జనాభా కొరత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆ పరిస్థితి ఏపీకి రావద్దు అని ఆయన అంటున్నారు. మరో వైపు తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా నవ దంపతులు కనీసంగా పదహారు మంది పిల్లలను కనాల ని పిలుపు ఇస్తున్నారు. ఈ విధంగా సంతానమే సౌభాగ్యం అన్న సీఎం ల నినాదం వెనక లోక్ సభ సీట్లు కూడా ఉన్నాయని అంటున్నారు. నిజానికి జనాభా నియంత్రణ అన్నది ఆహార కొరతను దృష్టిలో ఉంచుకుని కొన్ని దశాబ్దాల క్రితం చేసినది అని అంటున్నారు. ఇపుడు సంతానోత్పత్తి బాగా తగ్గిందని మరీ ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు ఈ విషయంలో బాగా వెనకబడి ఉంటే ఉత్తరాది రాష్ట్రాలు ముందుకు సాగుతున్నాయని ఫలితంగా దేశంలో అన్ని రకాల వాటాలు వారికే పోతునాయన్న చర్చ మేధావి వర్గంలో ఉంది. ఏది ఏమైనా ఎక్కువ మంది పిల్లలను కనాలి అని ఇద్దరు సీఎంలు ఏకకాలంలో పిలుపు ఇచ్చారు. ఇది ఉద్యమంగా మారుతుందా అన్నది చూడాల్సి ఉంది.

కూటమికి మేలేనా?

నేపథ్యంలో ఇప్పుడు ఈ పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎలా ఇస్తారు? ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ..ఎలాంటి ఆంక్షలు లేకుండా.. ఈ పథకాన్నిఅమలు చేయాల్సి ఉంది. ఎన్నికల సమయంలో మీడియా అడిగిన ప్రశ్నకు చంద్రబాబు ఇదే సమాధానం చెప్పారు. ఆంక్షలు ఏమీ లేవని.. అందరికీ గ్యాస్ ఇస్తామని.. ఎంత మంది ఉన్నా.. ప్రతి ఏటా మూడు సిలిండర్లను అందిస్తామన్నారు. ఆ తర్వాత తమ్ముళ్లు దీనిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లా రు. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. తిరకాసు ఏంటి? అయతే.. ఇప్పుడు ఈ ఉచిత గ్యాస్ సిలిండర్ల విధానంపై సర్కారు గోప్యత పాటిస్తోంది. ఉచిత పథకాన్ని అమలు చేస్తామని చెప్పినా.. ఎవరికి ఇస్తారనే విషయంలో మంత్రులు, నాయకులు నర్మగర్భంగా వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలు మాత్రం మౌనంగా ఉన్నారు. మంత్రులు చెబుతున్న లెక్క ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ‘దీపం’ పథకం లబ్ధిదారులకు మాత్రమే ఉచిత గ్యాస్ అందుతుందని అంటున్నారు. దీనికే కనుక సర్కారు కట్టుబడితే.. మెజారిటీ మహిళలకు ఈ ఉచిత పథకం అందే పరిస్థితి ఉండదు. ఎలాగంటే.. కేంద్రం అమలు చేస్తున్న ‘ఉజ్వల’ పథకాన్ని రాష్ట్రంలో దీపం పేరుతో అమలు చేస్తున్నారు. ఈ పథకం కేవలం అత్యంత వెనుకబడిన వర్గాలకు మాత్రమే అమలు చేస్తున్నారు. ఆదాయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. కాబట్టి ఇలాంటి గ్యాస్ కనెక్షన్లు 70 వేల నుంచి లక్ష లోపు మాత్రమే ఉన్నాయి. వీరికి మాత్రమే ఉచితంగా గ్యాస్ ఇస్తే.. మిగిలిన వారిలో ఆవేదన, ఆందోళన ఖాయమని పరిశీలకులు చెబుతున్నారు. కాబట్టి.. మెజారి మహిళలను పరిగణనలోకి తీసుకుని ఈ పథకం అమలు చేస్తే.. కూటమికి మేలు చేస్తుందన్న సూచనలు వస్తున్నాయి.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం మార్గదర్శకాలు – దరఖాస్తులు, అర్హులు..!!

ఏపీ ప్రభుత్వం మరో హామీ అమలు దిశగా నిర్ణయం తీసుకుంది. సూపర్ సిక్స్ లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం దీపావళి నాడు ప్రారంభం కానుంది. ఈ పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇవ్వనున్నారు. ఇందు కోసం ప్రభుత్వం పైన ఏటా రూ 2,684 కోట్ల భారం పడనుంది. ఈ పథకం అమలులో భాగంగా అర్హత..దరఖాస్తు..మార్గదర్శకాలను ఏపీ ప్రభుత్వం ఖరారు చేసింది.

మార్గదర్శకాలు : రాష్ట్రంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి అర్హతలను ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ ఉండటంతో పాటుగా అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించనున్నారు. ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం రేపటి నుంచి (ఈ నెల 24) బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆయిల్ కంపెనీలతో చర్చలు పూర్తయ్యాయి.

ఏడాదికి మూడు సిలిండర్లు : ఈ నెల 24 నుంచి బుక్ చేసుకున్న వినియోగదారులకు ఆన్‌లైన్ విధానంలో ఉచిత గ్యాస్ పథకం అమలుకు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీని జమచేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 లుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్‌కు రూ.25 సబ్సిడీ ఇస్తోంది. ప్రస్తుతం ప్రతి సిలిండర్ ధర రూ.851లుగా ఉండగా.. ఈ పథకం అమలు ద్వారా ప్రభుత్వంపై రూ.2 వేల 684 కోట్ల అదనపు భారం పడనుంది. ఐదేళ్లకు రూ.13 వేల 423 కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు లెక్కలు తేల్చారు.

ఆ కుటుంబాలకే : బీపీఎల్ కుటుంబాలకు.. తెల్ల రేషన్ కార్డు ప్రామాణికంగా ఈ పథకం అమలు చేయనున్నారు. ప్రతీ నెలా రేషన్ కార్డు ద్వారా నిత్యావసరాలు పొందుతున్న వారు .. స్థిర నివాసం ఉన్న వారిని అర్హులుగా నిర్ణయించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతా లబ్దిదారుల ఆదాయ ఎంత వరకు ఉంటే అర్హులో ప్రభుత్వం స్పష్టం చేసింది. అదే విధంగా గ్యాస్ సిలిండర్ ను గృహ వినియోగం కోసమే వినియోగించాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి నాడు పండుగ వాతావరణంలో ఈ పథకం ప్రారంభం కానుంది. అయితే, తెల్ల రేషన్ కార్డు లేక పోయినా..దరఖాస్తు చేసుకున్న వారి విషయం లో వెసులుబాటు కలిగించాలనే డిమాండ్ పైన ప్రభుత్వం నిర్ణయం ఏంటనేది తేలాల్సి ఉంది.

పవన్ ‘పల్లె పండుగ’ ?

అనివార్య అడ్డంకుల కారణంగా కొనసాగుతోంది. అయితే.. గ్రామసభలకు వచ్చినంత పేరు వీటికి రావడం లేదు. పైగా వారం రోజుల కార్యక్రమానికి జనసేన కార్యకర్తలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. అధికారులు మాత్రమే హాజరయ్యారు. వీటి ఉద్దేశం ప్రధానంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడం. అయితే.. ప్రస్తు తం వర్షాకాలం కావడంతో ఈ పనులను ప్రారంభించేందుకు అవకాశం లేదు. కేంద్రం కూడా ఇప్పుడు నిధులు ఇవ్వదు. దీంతో ఈ కార్యక్రమానికి బ్రేకులు పడ్డాయి. ఇక, క్షేత్రస్థాయిలో గ్రామీణ రహదారులను నిర్మించాలని.. వాటిని అద్దంలా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. వీటికి కూడా కొన్ని చోట్ల మాత్రమే శ్రీకారం చుట్టారు. మిగిలిన చోట్ల నిధులు ఉన్నా.. పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. మహారాష్ట్రలో ఎంవీఏ సీట్ల లెక్క కుదిరింది దీనికి కారణాలు అన్వేషిస్తే.. గతంలో చేసిన పనులకే ఇప్పటి వరకు సొమ్ములు చెల్లించలేదు. ముందు వాటిని సెటిల్ చేయాలన్నది కాంట్రాక్టర్ల డిమాండ్‌గా ఉంది. కానీ, సర్కారు మాత్రం తమ హయాంలో చేసిన పనులకు మాత్రమే నిధులు ఇచ్చేందుకు అంగీకరించింది. దీంతో పనులు చాలా చోట్ల ప్రారంభం కాలేదు. ఇక, ప్రజలతో మమేకం కావాల్సిన కూటమి పార్టీలు.. ఈ కార్యక్రమాన్ని కేవలం జనసేనకు సంబంధించిందిగా మాత్రమే చూస్తున్నారు. వెరసి మొత్తంగా పల్లె పండుగ.. నత్తనడకన సాగుతోంది.

కోర్టుకెక్కిన జగన్ ఆస్తుల గొడవ

షేర్ల విషయంలో వైఎస్ జగన్ తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా... ఆమెకు వ్యతిరేకంగా నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ లో పిటిషన్ దాఖలు చేశారు! ఈ మేరకు క్లాసిక్ రియాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ తరుపున జగన్, ఆయన సతీమణి భారతి ఈ పిటిషన్ వేశారు! ఇందులో భాగంగా... వైఎస్ విజయమ్మ, వైఎస్ షర్మిల, సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, జనార్ధన్ రెడ్డి చాగరి, తెలంగాణ కంపెనీల రిజిస్ట్రార్ కేతిరెడ్డి యశ్వంత్ రేడ్డిని ప్రతివాదులుగా చేర్చారు! కంపెనీ యాక్ట్ 59 కింద ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని ట్రైబ్యునల్ విచారణకు స్వీకరించి.. విచారణను వచ్చేనెల 8కి వాయిదా వేసింది. కంపెనీ యాక్ట్ క్లాజ్ – 59 ప్రకారం... ఏదైనా వ్యక్తి పేరును.. తగిన కారణం లేకుండా కంపెనీ సభ్యుల రిజిస్టర్ లో నమోదు చేయబడి ఉన్నా, లేదా.. రిజిస్టర్ లో నమోదు చేసిన తర్వాత తగినంత కారణం లేకుండా దానినుంచి విస్మరించబడితే.. కంపెనీలోని ఎవరైనా సభ్యుడు లేదా కంపెనీ సూచించిన రూపంలో అప్పీల్ చేయవచ్చు!! ఈ క్లాజ్ కిందే వైఎస్ జగన్, వైఎస్ భారతి నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ లో పిటిషన్ వేశారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లో షర్మిలకు ఎలాంటి భాగస్వామ్యం లేనప్పటికీ ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఆమెకు వాటాలు ఇవ్వడానికి అంగీకరించామని.. ఈ మేరకు 2019 ఆగస్టులో ఓ అవగాహన ఒప్పందాన్ని సైతం కుదురుచుకున్నట్లు తెలిపారని తెలుస్తోంది! చెల్లెలు అనే ఒకే ఒక్క కారణంతోనే 2019లో షర్మిళకు వాటాలు ఇవ్వడానికి జగన్ అంగీకరించారని.. అయితే.. ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగా మారడం వల్ల సరస్వతి పవర్ లో ఆమెకు వాటాలను ఇవ్వకూడదని జగన్ నిర్ణయించుకున్నారని అంటున్నారు. ఈ కారణంతోనే ట్రైబ్యునల్ ను ఆశ్రయించినట్లు తెలుస్తోంది.

లోకేష్ శుభవార్త !

త్వరలోనే విద్యార్థులందరికీ శుభవార్త అందుతోందని, గత ప్రభుత్వం రూ.3500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుందంటూ లోకేష్ మండిపడ్డారు. దీనిపై ఆయన ట్వీట్ చేశారు. నిధుల విడుదలకు సంబంధించి బుధవారం కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఫీజులు చెల్లించకపోతే పరీక్షలు రాయనివ్వమంటూ కళాశాలల యాజమాన్యం విద్యార్థులను వేధిస్తోంది. ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి రావడంతో దీనిపై త్వరలోనే ఓ నిర్ణయం వెలువడనుంది.

పరీక్ష ఫీజులు కట్టించుకోవడంలేదు : రానున్న నవంబరు, డిసెంబరు నెలల్లో సెమిస్టర్ పరీక్షలున్నాయి. అయితే వీటికి సంబంధించి పరీక్ష ఫీజును కళాశాలల యాజమాన్యం కట్టించుకోవడంలేదు. ఇవి కట్టించుకోవాలంటే ట్యూషన్ ఫీజు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. వైఎస్ జగన్ విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఫథకాన్ని తీసుకువచ్చారని, దీన్ని ఉపయోగించుకొని ఎంతోమంది వైద్యులు, ఇంజనీర్లు తయారయ్యారని, అటువంటి పథకానికి నిధులు పెండింగ్ లో పెట్టడం సిగ్గుచేటంటూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దోచుకొని దాచుకోవడంపై పెట్టిన శ్రద్ధ విద్యార్థులపై పెట్టలేదన్నారు.

గుండె బుక్ !

పార్టీ మహిళా నేత, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆమె.. తాజాగా అధికారికంగా పార్టీకి దూరం జరిగారు. ఈ సందర్భంగా రాజీనామా లేఖను వైసీపీ కార్యాలయానికి పంపించారు. ఈ సందర్భంగా ఆమె జగన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... పార్టీని నడిపించడంలో జగన్ కి బాధ్యత లేదని.. పరిపాలన చేయడంలోనూ బాధ్యత లేదని.. సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదని విమర్శించారు. అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణులు ఉన్న నాయకుడిని ప్రజలు మెచ్చుకోరని ఈ ఎన్నికల తీర్పు స్పష్టం చేసిందని అన్నారు. వ్యక్తిగతంగా, విధానాలపరంగా అనేక సందర్భాల్లో అసంతృప్తి ఉన్నప్పటికీ ఒక నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీలో పనిచేసినట్లు తెలిపారు. అయితే... ప్రజాతీర్పు తర్వాత అనేక విషయాలను సమీక్షించుకుని, అంతర్మధనం చెంది వైసీపీని వీడాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే జగన్ ఇటీవల ప్రస్థావించిన “గుడ్ బుక్”పై సెటైర్లు పేల్చారు వాసిరెడ్డి పద్మ! ఇందులో భాగంగా... నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది “గుడ్ బుక్” కాదని, “గుండె బుక్” అని పద్మ కామెంట్ చేశారు. ఇదే సమయంలో.. ప్రమోషన్ అనే పదం వాడటానికి రాజకీయ పార్టీ వ్యాపార కంపెనీ కాదని.. పార్టీకోసం ప్రాణాలు పెట్టిన కార్యకర్తలు అవసరం లేదనుకునే జగన్ “గుడ్ బుక్” పేరుతో మరోసారి మోసం చేయడానికి సిద్ధపడుతున్నారని ఫైర్ అయ్యారు! కాగా.. వాసిరెడ్డి పద్మ రాజీనామాకు జగ్గయ్య పేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పోస్టే కారణం అని అంటున్నారు. గత ఎన్నికల్లో జగ్గయ్య పేట టిక్కెట్ ఆశించిన ఆమెకు.. అవకాశం దక్కలేదు! ఇటీవల జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైసీపీని వీడి జనసేనలో చేరడంతో ఆ పోస్ట్ ఖాళీ అవ్వడంతో ఆమె ఆశలు పెట్టుకున్నారని అంటున్నారు. అయితే ఇటీవల జగ్గయ్య పేట ఇన్ ఛార్జ్ గా తన్నీరు నాగేశ్వర రావుని నియమించారు జగన్. ఈ నేపథ్యంలోనే వాసిరెడ్డి పద్మ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఇదే సమయంలో.. ఈ నిర్ణయం వెనుక వైఎస్ షర్మిళ మోరల్ సపోర్ట్ కూడా ఉందని.. పద్మ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అంటున్నారు.

పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అగ్రరాజ్యానికి

యువగళం రథసారధి!

25నుంచి రాష్ట విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ అమెరికా పర్యటన

కీలకమైన ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులతో భేటీ కానున్న మంత్రి లోకేష్

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : అయిదేళ్లపాటు పడకేసిన పారిశ్రామిక రంగాన్ని తిరిగి గాడిలో పెట్టి పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈనెల 25వ తేదీనుంచి వారంరోజులపాటు అమెరికాలో పర్యటించనున్నారు. పెట్టుబడుల ఆకర్షణ ద్వారా పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించి రాష్ట్రంలోని కోట్లాదిమంది యువత ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడమే ఈ పర్యటన ముఖ్యోద్దేశం. ఇందులో భాగంగా ఈనెల 29 న లాస్ వేగాస్ లోని సీజర్స్ ప్యాలెస్ లో ఐటి సర్వ్ అలయెన్స్ సంస్థ “సినర్జీ” పేరుతో నిర్వహించే కీలకమైన వార్షిక సమావేశానికి మంత్రి లోకేష్ విశిష్ట అతిధిగా హాజరుకానున్నారు. ఈ సమావేశానికి సేవల పరిశ్రమ నుండి 3వేల చిన్న మధ్య తరహా పారిశ్రామికవేత్తలు హాజరుకానున్నారు. సినర్జీ 2024 అనేది ముఖ్యంగాలో ప్రభావవంతమైన పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, కీలక వాటాదారులను ఒకచోట చేర్చడానికి రూపొందించిన ఒక ప్రధాన సదస్సు. మాజీ ప్రెసిడెంట్లు జార్జ్ బుష్, బిల్ క్లింటన్, సెక్రటరీ హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్, కెవిన్ ఓ లియరీ, షీలా బెయిర్, జాక్ కాస్ వంటి గౌరవనీయమైన స్పీకర్లను సినర్జీ హోస్ట్ చేస్తుంది. ఎపి ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల మంత్రిగా పాలనలో సాంకేతికను జోడించి డిజిటల్ విధానాలను అమలు చేస్తున్న మంత్రి లోకేష్‌ను విశిష్ట అతిధిగా ఆహ్వానిస్తున్నట్లు సినర్జీ తెలిపింది. పాలనలో సాంకేతికత పాత్ర, యువత, వ్యవస్థాపకుల సాధికారతపై సినర్జీ సమావేశంలో మీరిచ్చే విలువైన సందేశం ఔత్సాహితులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఐటి సర్వ్ అలయెన్స్ సంస్థ మంత్రి లోకేష్ కు పంపిన ఆహ్వానపత్రంలో పేర్కొంది.

తిరుగుబాటు తప్పదు!

కన్నబాబులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు.

కార్యకర్తలకు అండ,దండగా పార్టీ నాయకత్వం : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి అనుగుణంగా అనపర్తి నియోజక వర్గంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, కక్ష సాధింపులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటితం అయ్యాన్నారు. ఇవి ఒక స్థాయి దాటి కొనసాగడంతో ఇల్లపల్లి గ్రామంలో జరిగిన తిరుగుబాటు సంఘటన రాష్ట్ర రాజకీయాల్లో ఒక ఉదాహరణగా నిలిచిందన్నారు. ఈ అంశాలన్నీ దృష్టిలో పెట్టుకొని రానున్న రోజుల్లో అనపర్తి నియోజకవర్గం లో జరిగే ఏ దాష్టీకాన్నైనా ఎదుర్కొనేందుకు జిల్లా పార్టీ యంత్రాంగం మీకు అండ దండగా ఉంటుంద న్నారు.రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా నేను,జిల్లా అధ్యక్షునిగా అనుభవిజ్ఞులైన వేణు గారు మీకు నిత్యం అందుబాటులో ఉంటూ ఏ క్షణంలోనైనా, ఎంత చిన్న కష్టం వచ్చినా మీకు తోడుగా నిలుస్తామన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పార్టీ శ్రేణులు ఎదుర్కొన్న కష్ట, నష్టాలు అందరికీ తెలుసునని రాబోయే రోజుల్లో ఆ తరహా వ్యవహారాలకు చోటు లేకుండా పార్టీ అధినాయకత్వం నుండి, మా వరకూ అందరూ కార్యకర్తలకు అండగా నిలవడం జరుగుతుందన్నారు.

మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు వేణు : పేదలకు మేలు చేయాలన్న ఏకైక లక్ష్యంతో సంక్షేమ సారథిగా రాష్ట్ర పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఐదేళ్లపాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలనను అందించిన నిజాన్ని మాత్రమే మాట్లాడే జగన్ ను నిలబెట్టుకోవల్సిన అవసరం మన అందరిపై ఉందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో సైతం రాష్ట్రంలో సంక్షేమానికి పెద్దపీట వేసి తండ్రి ఒక అడుగు వేస్తే తాను పది అడుగులు వేసి చూపించి పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రిలకు జగన్ మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. పేద కులాన్ని పెద్ద కులం చేయాలన్న దానికి అనుగుణంగా డాక్టర్ వైయస్సార్, జగన్మోహన్ రెడ్డిలు అమలు చేసిన సంక్షేమ పథకాలను నిరంతరం ప్రస్తావిస్తూ ప్రజలతో చర్చిస్తూనే ఉండాలని, ప్రస్తుత అధికార కూటమి ప్రభుత్వం అమలు చేయాల్సిన అంశాలపై వారిని ప్రజల పక్షాన నిరదీస్తూ ఉండాలని వేణు సూచించారు.

చెక్కుచెదరని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మనోస్థైర్యం

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేడర్లో పట్టు కోల్పోయిందని, పట్టుమని పదిమంది కార్యకర్తలను కూడా నిలుపుకోలేకపోతుందని అధికార పక్ష పార్టీలు వారి మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని అనపర్తి శ్రేణులు తిప్పికొట్టారని మాజీ మంత్రి కాకినాడ జిల్లా వైకాపా అధ్యక్షులు కన్నబాబు పేర్కొన్నారు. జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మనోస్థైర్యం ఏమాత్రం చెక్కుచెదరలేదన్న విషయాన్ని అనపర్తి నియోజకవర్గ పార్టీ విస్తృతస్థాయి సమావేశం విజయవంతం కావడమే దీనికి తార్కాణం కన్నబాబు పేర్కొన్నారు.

నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

అనపర్తి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన బుధవారం బలబద్రపురం ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అధికారాన్ని చేపట్టిన కూటమి నేతలు ప్రతిపక్షాన్ని దాడులు, దౌర్జన్యాలతో అణిచి వేయాలనుకుంటే తిరుగుబాటు తప్పదని, నియోజకవర్గంలోనే మారుమూల గ్రామమైన ఇల్లపల్లిలో జరిగిన సంఘటనే ఇందుకు తార్కాణమని పేర్కొన్నారు. ప్రజలు అవకాశం ఇచ్చారు,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి, సక్రమంగా పాలించి మన్ననలు పొందండన్నారు.

పులివెందుల సమీపంలో లోయలో పడిన ఆర్టీసీ బస్సు

పులివెందుల: వైఎస్ఆర్ జిల్లా పులివెందుల సమీపంలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 20 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పల్లె వెలుగు ఆర్టీసీ బస్సు కదిరి నుంచి పులివెందులకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి 30 అడుగుల లోయలో పడింది.

తిరువూరు పోలీస్ స్టేషన్లో పోలీస్ విధుల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

తిరువూరు : పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరువూరు లోని గీతామ్స్ english medium స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ విధుల పై అవగాహన కల్పించిన తిరువూరు సీఐ కె. గిరిబాబు మరియూ ఎస్సై వి.వెంకటరావు. స్థానిక పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులను ఆహ్వానించి, పలు రకాల అంశాల పై వివరించి అవగాహన కల్పించారు.

ఎడిటర్ వాయిస్

EDITORIAL

శ్రమ వెలిగించిన అక్షరం

తెలుగు సాహిత్యంలో చెరగని మహోన్నత చరిత్ర శారద. సరిగ్గా వంద సంవత్సరాల క్రితం తెలీని తేదీన తమిళ నాడులోని పుదుకోట్టైలో పుట్టిన ఎస్. నటరాజన్ 88 ఏళ్ళ క్రితం 1937లో ఒక చలికాలం ఉదయం కడుపు చేత పట్టుకుని తెనాలిలో కాలుమోపాడు. అప్పటికే ఆంధ్రా ప్యారిస్‌గా ప్రసిద్ధి చెందిన తెనాలి శారదకి కూడా హొటల్ పనివాడిగా ఓ దారి చూపింది. ఆసక్తితో తెలుగు నేర్చు కున్నాడు. అనురక్తితో అభ్యుదయ సాహిత్యం చదువు కున్నాడు. అలా ఎందరో మిత్రుల్ని అక్కున చేర్చుకు న్నాడు. స్వశక్తితో కలం పట్టి సగటు మనిషి పక్షం చేరాడు. ప్రజాపక్ష రచయితగా వందకి పైబడి కథలు, పదుల సంఖ్యలో నవలలు రాశాడు శారద అనబడే ఎస్. నటరాజన్. తమిళనాడు ప్రభావంతో తెనాలిలో అప్పుడప్పుడే వెలుస్తున్న కాఫీ హొటెళ్ళలో పనివాడిగా మొదలుపెట్టి అనేక అవతారాలు ఎత్తాడు. సర్వర్‌గా, వంట పనివాడిగా ప్రారంభించి ప్రెస్ వర్కర్‌గా పత్రికలు, పుస్తకాలు అమ్మడంటీ గారెల దుకాణంటీ మజ్జిగ వ్యాపారం వరకూ ఎన్నో పనులు చేసాడు. అంతేనా, 'ప్రజావాణి' పత్రిక నుంచి 'చంద్రిక' పత్రిక స్థాపన దాకా పాత్రికేయుడిగా సాహితీ ద్రష్టగా రూపొందాడు. అల్లూరి సీతారామరాజు, కన్నెగంటి హనుమంతుల జీవిత ఆదర్శాలతో ఏకంగా సినిమాలు తీయాలని తపించాడు. మొట్ట మొదటి హొటల్ వర్కర్ల సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరయ్యాడు. కాంగ్రెస్‌తో మొదలై సోషలిస్టు, రాడికల్ హ్యూమనిస్టు ధోరణులను కూడా ప్రత్యక్షంగా చూసి స్వతంత్ర ఆలోచనా పరుడిగా కమ్యూనిజాన్ని ఎంచుకున్నాడు. తెలుగులో శ్రమజీవి వైపు నిల్చే రచనా వ్యాసంగాన్ని సృష్టించిన విశిష్టమైన దార్శనికుడిగా ఎదిగాడు. రోజుకి పద్దెనిమిది గంటలు వంచిన నడుము ఎత్తకుండా పనిచేస్తూ శక్తిని హొటల్ పనికే ధారపోసిన ఆ భావుకుడు, పుట్టిన తర్వాత సరైన తిండీ, గుడ్డా ఎరగనని రాసుకున్నాడు.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

మోసాలకే పరాకాష్ఠ..

నకిలీ కోర్టు పెట్టి జడ్జిగా అవతారమెత్తి తీర్పులిచ్చేశాడు!

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘటన
కోర్టు తనను ఆర్బిట్రేటర్‌గా నియమించిందని చెబుతూ ట్రైబ్యునల్ ఏర్పాటు
సివిల్ కోర్టులో పెండింగ్ కేసులు ఉన్న వారికి ఎర
త్వరగా తీర్పులిస్తానంటూ డబ్బుల వసూలు
ప్రభుత్వ భూమికి సంబంధించి తన క్లయింట్‌కు అనుకూలంగా ఉత్తర్వులు
అవి నకిలీవని గుర్తించడంతో కటకటాలపాలు

గుజరాత్ : ఇది మోసాలకే మోసం. ఓ వ్యక్తి ఏకంగా నకిలీ ట్రైబ్యునల్‌నే ఏర్పాటు చేసి తీర్పులు కూడా ఇచ్చేశాడు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిందీ ఘటన. కోర్టు తనను ఆర్బిట్రేటర్‌గా నియమించిందని చెబుతూ నిందితుడు మోరిస్ శామ్యూల్ క్రిస్టియన్ గాంధీనగర్‌లోని తన కార్యాలయాన్ని కోర్టు రూముగా మార్చేశాడు. 2019లో ఓ ప్రభుత్వ భూమికి సంబంధించిన కేసులో తన క్లయింట్‌కు అనుకూలంగా తీర్పునిచ్చి ఆదేశాలు జారీచేశాడు. అయితే, అవి నకిలీ ఆదేశాలని గుర్తించిన అహ్మదాబాద్ సిటీ సివిల్ కోర్టు రిజిస్ట్రార్ హార్దిక్ దేశాయ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ కోర్టు బాగోతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు ప్రస్తుతం కటకటాలు లెక్క పెట్టుకుంటున్నాడు. ఐదేళ్లుగా అతడు ఇలా తీర్పులు ఇస్తున్నట్టు గుర్తించారు. సివిల్ కోర్టులో పెండింగ్ కేసులున్న వారిని గుర్తించి వాటిని త్వరగా పరిష్కరిస్తానని నిందితుడు తన కోర్టుకు రప్పించుకునేవాడు. అక్కడ వారికి అనుకూలంగా తీర్పులిస్తూ పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేసేవాడని విచారణలో తేలింది. తనది నిజమైన కోర్టుగా నమ్మించేందుకు తన అనుచరులను కోర్టు సిబ్బందిగా ఉపయోగించుకున్నట్టు పోలీసులు

ప్రమాదకరమైన ప్రయాణం



ఆర్టీసి బస్సులకు ప్రతిరోజూ ఇదే తంటా... కళాశాల ల సమయంలో డ్రైవర్ లు, కండక్టర్ లు తలలు పట్టుకుంటున్నారు. ఉదయం 7 గంటలు మొదలు పది గంటలు దాటే వరకు విద్యార్థులు ఇలా ఫీట్లు కొడుతున్నారు. ఎలాగైనా కళాశాలలకు సమయానికి చేరుకోవాలనే ఆత్రుతతో బస్సులు ఖాళీ లేకున్నా ఇలా ఫుట్ పాత్ పై వ్రేలాడుతూ ప్రయాణాలను సాగిస్తున్నారు. సామర్లకోట ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిత్యం ఇలాంటి దృశ్యాలు ఎన్నో కనిపిస్తున్నాయి. ఒకప్రక్క ట్రాఫిక్ పోలీసులు ఎంత హెచ్చరిస్తున్నా విద్యార్థులు వినిపించుకోవడం లేదు. సరిగ్గా బస్సులు కదులుతున్న సమయం చూసి ఒక్కసారిగా పదుల సంఖ్యలో విద్యార్థులు ఇలా వ్రేలాడుతూ వెళుతుండటంతో చూసేవారికి గుండె ఆగినంత పానవుతుంది. ఇటువంటి సంఘటనలపై ట్రాఫిక్ సిబ్బంది సైతం కఠినంగా వ్యవహారిస్తే ప్రమాదాలనుంచి కాపాడిన వారవుతారు. అలాగే ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు కళాశాలల రూట్లల్లో బస్సుల రాకపోకలను పెంచితే ఈ సమస్యను పరిష్కరించ వచ్చునని పలువురు కోరుతున్నారు

వాసిరెడ్డి పద్మ వైసీపీ పార్టీకి రాజీనామా?

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ వైసీపీ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల తర్వాత వైఎస్సార్‌సీపీకి నేతలు ఒక్కొక్కరుగా గుడ్ బై చెబుతున్నారు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు రాజీనామా చేశారు. తాజాగా మరో సీనియర్ మహిళా నేత, మాజీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ కూడా పార్టీని వీడారు. తాను పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ అధినేత జగన్‌కు లేఖ రాశారు. ఏపీ ఎన్నికల ఫలితాల తర్వాత వాసిరెడ్డి పద్మ ఎక్కడా పెద్దగా కనిపించలేదు.. వైఎస్సార్‌సీపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వాసిరెడ్డి పద్మ వైఎస్సార్‌సీపీని వీడటానికి కారణాలపై చర్చ జరుగు తోంది. వాసిరెడ్డి పద్మ ఎన్నికల సమయంలో జగ్గయ్యపేట సీటు ఆశించారు.. కానీ ఆ అవకాశం దక్క లేదు. ఇటీవల జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను వైఎస్సార్ సీపీని వీడి జనసేన పార్టీలో చేరడంతో.. నియోజకవర్గ ఇంఛార్జ్ పదవి ఖాళీ అయ్యింది. వాసిరెడ్డి పద్మ జగ్గయ్యపేట నియోజక వర్గానికి ఇంఛార్జ్ పదవి ఇస్తారని భావించారట. అయితే ఇటీవల పార్టీ అధినేత వైఎస్ జగన్ తన్నీరు నాగేశ్వరరావును జగ్గయ్యపేట ఇంఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలోనే వాసిరెడ్డి పద్మ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ మృతి

మచిలీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ కృష్ణా జిల్లా మచిలీపట్నం తరక టూరు దగ్గర ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ మృతి.. మృతుడు విజయవాడ బాంబే కాలనీగా చెందినవాడిగా స్థానికులు చెబుతున్నారు.. మృతుడు వివరాలు తెలియాల్సి ఉంది.

15 లీటర్ల నాటు సారా పట్టివేత

పెద్దాపురం, విశ్వంవాయిస్ న్యూస్

పెద్దాపురం SDPO శ్రీ హరిరాజు అదేశములతో జగ్గంపేట CI ఆద్వర్యం లో గండేపల్లి మండలం కే. గోపాలపురం గ్రామానికి చెందిన ముత్యాలు అను వ్యక్తిని అక్రమంగా నాటు సారా తయారు చేస్తూ ఉండగా అతనిని అరెస్టు చేసి అతని వద్ద 15 లీటర్ల నాటు సారాయి, అతని ఆధీనంలో ఉన్న 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసిన గండేపల్లి ఎస్సై గారు శ్రీ యు వి శివ నాగబాబు మరియు ఆయన సిబ్బంది . కేసు నమోదు పెద్దాపురం కోర్టులో హాజరు పెట్టగా 6.11.2024 వరకు రిమాండ్ విధించారు.

మైనర్ బాలికపై పోలీస్ ఇన్‌స్పెక్టర్ అత్యాచార యత్నం

ఖాజీపేట సీఐపై పోక్సో కేసు నమోదు
ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బాలికపై సీఐ అత్యాచార యత్నం
సీఐ చెర నుంచి తప్పించుకుని తల్లిదండ్రులకు విషయం చెప్పిన బాధిత బాలిక
బాలిక పేరెంట్స్ ఫిర్యాదుతో సీఐపై కేసు నమోదు

నరసరావుపేట, విశ్వంవాయిస్ న్యూస్ పైన తెలిపిన మృతుడు నరసరావుపేట-సాతులూరు రైల్వే స్టేషన్స్ మధ్య ఎగువకి వెళు ళ్ళ రైలు పట్టాల మీద ఉండి ది 22-10-2024వ తేదీ రాత్రి 11 గంటల ముందు సమయంలో క్రిస్టియన్ పాలెం వద్ద తనంతట తానుగా Tr.No 18047 అమరావతి express రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకుని మృతి చెందినాడు. మృతుడి వద్ద విజయవాడ నుండి నర్సాపేట వరకు గల రైల్వే ప్రయాణ టికెట్ కలదు. మృతుడు ధరించిన దుస్తులు తెలుపు రంగు దానిపైన నలుపు రంగు గల పెద్ద గడుల నిండు చేతులు చొక్కా, నలుపు రంగు కాటన్ ప్యాంటు, పారగాన్ స్లిప్పర్స్ ధరించి ఉన్నాడు మృతుడి యొక్క వివరాలు తెలిసిన యెడల నరసరావుపేట రైల్వే పోలీస్ స్టేషన్ శ్రీనివాసరావు నాయక్ SI సంప్రదించగలరు Cell 9440438256, 9398752384

రామకుప్పం మండలంలో ఏనుగు హల్చల్

చిత్తూరు, విశ్వంవాయిస్ న్యూస్ రామకుప్పం (మం)పిఎంకె తాండా సమీపంలో రైతుపై ఒంటరి ఏనుగు దాడి. ఏనుగు దాడిలో అక్కడికక్కడే మృతి చెందిన రైతు రెడ్యా నాయక్. వారం రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన ఒంటరి మదపుటేనుగు.. ఒంటరి ఏనుగును అటవీలోకి మళ్లించాలని అధికారులను వేడుకుంటున్న గ్రామ స్తులు..

దారుణ లైంగిక వేధింపులకు గురై, ప్రాణం కోల్పోయిన సహానా కుటుంబాన్ని పరామర్శించిన

మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్

మీడియాతో వైయస్ జగన్. ముఖ్యాంశాలు:

రాష్ట్రంలో ఈరోజు ఎలాంటి దారుణమైన పరిస్థితి ఉందనడానికి, శాంతి భద్రతలు ఏ స్థాయికి దిగజారిందని చెప్పడానికి, ఓ దళిత చెల్లి పరిస్థితి చూస్తే అర్థమవుతుంది. గతంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో అక్కచెల్లెమ్మలకు ఏ ఆపద వచ్చినా కాపాడేందుకు దిశ యాప్ ఉండేది. ఏ అక్కచెల్లెమ్మ ఆపదలో ఉన్నా, ఎస్ఓఎస్ బటన్ నొక్కినా, లేదా ఫోన్ 5సార్లు ఊపితే చాలు, 5 నిమిషాల్లో పోలీసులు వచ్చే వాళ్లు. అదే ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి చూస్తే, చేసినవాడు మనవాడైతే చాలు.. వాడు ఏం చేసినా ఫరవాలేదు. కవరప్ చేయడానికి, దొంగ కేసులు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం రెడీగా ఉందన్న సంకేతం ప్రభుత్వం ఇస్తోంది. ఇక్కడ దయనీయ ఘటన జరిగింది. ఇక్కడ జరిగింది మనకు తేటతెల్లంగా కనిపిస్తున్నా, ప్రభుత్వం ఏ మాదిరిగా స్పందిస్తోంది అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఇక్కడ ఏం జరుగుతోంది అన్నది చూస్తే, నా చెల్లెలు తాను చేస్తున్న ఉద్యోగం ప్రదేశం నుంచి, ఈ నవీన్ అనే వ్యక్తి.. చంద్రబాబుతో దిగిన ఫోటోలు ఉన్నాయి. స్థానిక ఎంపీతో సన్నిహితంగా కూడా ఉన్నాడు. ఆయన నా చెల్లెలు పని చేస్తున్న ప్రదేశానికి వచ్చి, ఆ పాపను కారులో ఎక్కించుకుని పోయి, తాను, తనతో పాటు ఇంకొందరు కలిసి, నా చెల్లెలిని వేధించడమే కాకుండా, శారీరకంగా హింసించారు. శరీరమంతా కందిపోయిన గుర్తులు కనిపిస్తున్నాయి. ప్రైవేటు పార్టులు కూడా విచ్ఛిన్నం చేశారు. ఇక్కడికి తీసుకొచ్చి పడేసి, కుటుంబ సభ్యులు రాగానే జారుకున్నారు. అంటే ఫిజికల్‌గా వేధించడమే కాకుండా, లైంగికంగా కూడా వేధించి, ఆస్పత్రిలో పడేసి, ఆమె కుటుంబ సభ్యులు రాగానే జారుకోవడం జరిగింది. ఆస్పత్రికి పాప తల్లి, తండ్రి వచ్చే సరికి వారి కళ్లెదుటే జారుకున్నారు. అది కళ్లెదుటే కనిపిస్తోంది. ఎప్పుడైనా ఇలాంటి ఘటన జరిగినప్పుడు ప్రభుత్వం ఏం చేయాలి? మేము తోడుగా ఉన్నామని చెప్పాలి. అది ధర్మం. తప్పు చేసింది ఎవరైనా సరే, చట్టానికి అతీతం కాదు. కచ్చితంగా శిక్ష పడు తుందన్న భరోసా, బాధితులకు ఇవ్వాలి. అయినా ఈ విషయాలు ఎందుకు దాచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు ఇదే వ్యక్తి, ఆస్పత్రిలో ఈ పేషెంట్‌ను వేర్వేరు ఆస్పత్రులకు తిప్పి, బ్రెయిన్‌డెడ్ అయిన పరిస్తితిలో, చివరకు గవర్నమెంట్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆమెపై స్పష్టంగా గాయాలు కనిపిస్తున్నా.. ప్రభుత్వం నుంచి వచ్చి, తప్పు జరిగిందని అడగడం లేదు. అన్ని రకాలుగా ఆదుకుంటూ, పరిహారం ఇచ్చి తోడుగా నిలబడలేకపోతున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి ఈ పని చేస్తే, నిస్సిగ్గుగా ఆ వ్యక్తిని కాపాడుకుంటూ వచ్చే కార్యక్రమం చేయడానికి, ప్రభుత్వం అడుగులు వేయడంకన్నా హేయమైన పని ఏదైనా ఉంటుందా? నా పక్కనే ఆమె తల్లి, చెల్లి ఉంది. వీరి కళ్లెదుటే అన్నీ కనిపిస్తున్నాయి. అన్నీ చెబుతున్నా, ఎవరూ పట్టించుకోలేదు. నేను ఇక్కడికి వస్తున్నానని తెలిసిన తర్వాత, టీడీపీకి చెందిన ఆలపాటి రాజా వచ్చాడట. అంతేతప్ప తెనాలి ఎమ్మెల్యే కానీ, మరే నాయకుడు కానీ రాలేదు. హోం మంత్రి అసలే స్పందించలేదు. చేసినవాడు తమ మనిషి కాబట్టి, నిస్సిగ్గుగా కాపాడే ప్రయత్నం జరుగుతోంది. ఇది చేసిన వ్యక్తి.. నవీన్ ఫోటో చూడండి. సాక్షాత్తూ చంద్ర బాబునాయుడు కండువా కప్పుతున్నాడు. స్థానిక ఎంపీతో కలిసి తిరిగాడు. ఆయనకు అత్యంత సన్నిహితుడు.. అంటూ ఫోటోలు చూపుతూ.. ఇలాంటి వ్యక్తిని వెనకేసుకు వస్తూ, జరిగిన తప్పును కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోంది. ఏ తప్పు జరగలేదని తప్పుడు ప్రచారం చేసే ప్రయత్నం చేస్తోంది ఈ ప్రభుత్వం. రాష్ట్రంలో ఇలాంటివి ప్రతి చోటా జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి నేను బద్వేలుకు పోతున్నాను. అక్కడా ఇలాంటి ఘటనే. 16 ఏళ్ల బాలిక అత్యాచారానికి గురైంది. ఆమెపై అత్యాచారం చేసిన తర్వాత పెట్రోల్ పోసి కాల్చారు. శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు బాలికలపై అతి దారుణంగా వారి కూల్‌డ్రింక్స్‌లో మందు కలిపి, వారిపై అత్యాచారం చేసిన ఘటన. అది చేసిన వారెవరు అంటే, టీడీపీకి చెందిన ప్రబుద్ధులు. శ్రీకాకుళం జిల్లా పలాసలో.. తెలుగుదేశం పార్టీకి చెందిన ఈ నాయకులు. వారి పిల్లలు. బరి తెగించి, మేం ఏం చేసినా, మమ్మల్ని ఎవరూ తాకలేరన్న ధీమాతో, ఇద్దరు ఆడపిల్లలను బర్త్‌డే పార్టీ అని చెప్పి, తీసుకుపోయి, కూల్‌డ్రింక్‌లో మందు కలిపి అత్యాచారం చేసిన ఘటన. మరి దాన్ని ఒప్పుకుని క్షమాపణ చెప్పాల్సిన ప్రభుత్వం ఏం చేస్తోంది. స్థానిక మంత్రులు, ఎమ్మెల్యే ఇన్‌వాల్వ్ అయి, పంచాయతీ చేసి, దీన్ని బ్రషప్ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో టీడీపీ నాయకుడు. ఆయన భార్య కార్పొరేటర్. ఆ టీడీపీ నాయకుడు ఒక 16 ఏళ్ల బాలికకు మత్తు మందు ఇచ్చి, ఆటోలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకుపోయి అత్యాచారం చేసి వదిలేస్తే, అక్కడ చెత్త ఏరుకునే వారు ఆ బాలిక ప్రాణాలు కాపాడారు. లోకేష్, అచ్చెన్నాయుడితో ఆ పెద్దమనిషి ఫోటో. డిప్యూటీ సీఎం కనీసం ఆ పాప ఇంటికైనా వెళ్లాడా? పరామర్శించాడా? హిందూపురంలో దసరా పండగ రోజున అత్తాకోడలిపై గ్యాంగ్‌రేప్ జరిగింది. నిందితులను అరెస్టు చేయలేదు. మూడు రోజుల పాటు వారిని అరెస్టు చేయాలన్న కనీస ఆలోచన కూడా రాలేదు. అక్కడి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. ఆయన బాధితులను కనీసం పరామర్శించలేదు. వారిని కలవలేదు. ఆయన స్వయంగా సీఎంకు బావమరిది. అనకాపల్లిలో రాంబల్లి మండలం, కుప్పగొండుపాలెంలో 9వ తరగతి చదువుతున్న బాలికను టీడీపీ నాయకుడు సురేష్.. ప్రేమోన్మాది నరికి చంపాడు. గతంలో ఆ సురేష్ వేధిస్తే, ఫిర్యాదు చేస్తే అరెస్టు చేసి జైలుకూ పంపారు. బెయిల్‌పై బయటకు వచ్చి, మళ్లీ వేధించాడు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలులో బిజీగా ఉన్న పోలీసులు, పట్టించుకోకపోవడంతో, సురేష్, ఆ పాపను దారుణంగా చంపాడు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నర నెలల్లోనే.. ఏకంగా 77 మంది మహిళలు, పిల్లల మీద ఈ మాదిరిగా దారుణమైన అత్యాచారాలు. ఏడుగురు హత్యకు గురి కాగా, 5గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ వారు ఏ తప్పు చేసినా, మీరు చేయండి. మేము వెనకుసుకొస్తాం. మీకేమీ జగరనివ్వం. అని చెప్పి, మేము సపోర్ట్ చేస్తామని చెప్పి, చంద్రబాబుగారు దగ్గరుండి చంద్రబాబుగారు ప్రోత్సహిస్తున్న పరిస్థితి. ఈ మాదిరిగా జరుగుతూ, జరుగుతూ, శాంతి భద్రతలు ఏ స్థాయికి దిగజారుతున్నాయో, ఒకసారి గమనించండి. అదే వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఒక దిశ యాప్ తీసుకొచ్చి 1.56 కోట్ల మంది అక్కచెల్లెమ్మల ఫోన్లలో ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించాం. ఆపదలో ఉన్న ఏ అక్కచెల్లెమ్మ అయినా, ఎస్ఓఎస్ బటన్ నొక్కితే, లేదా 5సార్లు ఫోన్ ఊపితే చాలు, వెంటనే ఆ అక్కచెల్లెమ్మకు పోలీసుల నుంచి ఫోన్ వచ్చేది. ఒకవేళ ఆ అక్కచెల్లెమ్మ ఫోన్ ఎత్తకపోతే, 10 నిమిషాల్లో పోలీసులు వచ్చేవారు. ఆ అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలబడేవారు. ఆ విధంగా దాదాపు 31,607 మంది బాలికలు, మహిళలను దిశ యాప్ ద్వారా కాపాడడం జరిగింది. గతంలో ఏనాడూ లేని విధంగా, 18 దిశ పోలీస్ స్టేషన్లు, ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టుల, 12 మహిళా కోర్టులు, ప్రతి జిల్లాలో ప్రత్యేకంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలు.. పోలీసులకు దీనికోసమే కేటాయించడం జరిగింది. దీని కోసం 18 దిశ క్రైమ్ మేనేజ్‌మెంట్ వాహనాలను కూడా క్రైమ్‌ను ఛేదించడం కోసం ఏర్పాటు చేశాం

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
గురువారం/ అక్టోబర్/24/2024
www.viswamvoice.com

ఏడిదలో ఉద్రిక్తత

వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు

ఆక్రమణల తొలగింపు అన్యాయం

చెర్వు అభివృద్ధి కోసమే ఖాళీ చేయిస్తున్నాం

మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ : మండపేట మండలం ఏడిదలో బుధవారం ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది. గ్రామంలోని హై స్కూల్ సమీపంలో ఉన్న పెద్ద చెరువు చుట్టూ ఆక్రమణ చేసి ఇళ్లు నిర్మించుకున్న వారికి పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ఇటీవల నోటీసులు జారీ చేశారు. దీంతో ఓ యువకుడు వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి ఆందోళన చేపట్టాడు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త నామాల పురుషోత్తం ఈ చెరువు అభివృద్ధికి తన సొంత నిధులు రు 2.50 కోట్లు ప్రకటించారు. దీంతో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో చెరువు చుట్టూ ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని పంచాయతీ అధికారులు మూడు రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు. అక్కడ ఉన్న మొత్తం 46 మంది ఇంటి ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి వారికి ఉన్న హక్కును ధ్రువీకరించుకోవాలని ఆదేశించారు. దీంతో ఎప్పటినుంచో అక్కడ ఉంటున్న ఆక్రమణదారులు ఒక్కసారిగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన రామిశెట్టి శ్రీనివాస్ ట్యాంకు పైకెక్కి ఆత్మహత్య చేసుకుంటారని హెచ్చరించాడు. తమకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులు వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. గ్రామస్తులు అక్కడ చేరుకుని అతనిని కిందకు దిగాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ ఎస్ ఐ సురేష్ అక్కడ చేరుకుని ఆ యువకుడితో చర్చలు జరిపారు. హామీ ఇస్తామని చెప్పడంతో యువకుడు కిందకు వచ్చాడు. దీంతో ఉద్రిక్త పరిస్థితికి తెరపడింది. కాగా తాము ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ నివసిస్తున్నామని రహదారులకు ఎటువంటి అడ్డు లేకుండా ఉన్న తమ ఇళ్లను తొలగించడం దారుణమని స్థానిక మహిళలు వాపోయారు. మండపేట నుంచి ఏడిద, ఏడిద నుండి దుళ్ల వరకు అర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణల జోలికి వెళ్ళని అధికారులు పేద వర్గాలైన తమ ఇళ్ళను తొలగించడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. కాగా గ్రామ అభివృద్ధి, సుందరీకరణకు దాతలు ముందుకు వచ్చి కోట్ల రూపాయలు ఇస్తున్నారని చెరువును అభివృద్ధి చేసుకుంటే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. మరోవైపు ఇక్కడి నుంచి ఖాళీ చేయించిన వారికి ప్రభుత్వం స్థలం కేటాయించి వారికి ఇంటి నిర్మాణం కూడా చేపడతామని అధికారులు చెబుతున్నారు. ఇప్పుడు ఈ వివాదం రాజుకుంది. ఇరు వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత దీనిపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు అంటున్నారు.

సరికొత్త రుచులతో

'కె ఆర్ బిర్యానీ' ప్రారంభం

రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతులమీదుగా కార్యక్రమం

హెూటల్ జగదీశ్వరి ఆవరణలో కనకాల రాజా నూతన వ్యాపారం శ్రీకారం



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : కె.ఆర్ ఫ్రూట్ జ్యూస్ పేరుతో కోటిపల్లి బస్టాండ్‌లో ఫ్రూట్ జ్యూస్ వ్యాపారంలో ఆరితేరిన ఛాంబర్ బిల్డింగ్ ట్రస్ట్ మాజీ కార్యదర్శి కనకాల రాజా తాజాగా 'కె ఆర్ బిర్యానీ' పేరుతో కొత్త వ్యాపారానికి శ్రీకారం చుట్టారు. స్థానిక పాత మేదూరి హెూటల్, ప్రస్తుతం హెూటల్ జగదీశ్వరి ఆవరణలో 'కె ఆర్ బిర్యానీ'ని బుధవారం ఉదయం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చేతులమీదుగా ప్రారంభించారు. కిచెన్ విభాగాన్ని పంతం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పంతం కొండల రావు, క్యాష్ కౌంటర్‌ని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, ఛాంబర్ అధ్యక్షులు తవ్వా రాజా, గౌరవ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ఆకుల వీర్రాజు, లక్ష్మీనారాయణ జవ్వార్, కాల్లేపల్లి శేషయ్య,బూర్లగడ్డ వెంకట సుబ్బరాయుడు, నందెపు శ్రీనివాస్, దొండపాటి సత్యంబాబు, మాజీ డిప్యూటీ మేయర్ బాక్స్ ప్రసాద్, మాజీ ఫ్లోర్ లీడరు వర్రే శ్రీనివాస రావు, మాజీ కార్పొరేటర్స్ కురగంటి సతీష్, నీలపాల తమ్మారావు,శివశంకర్ చిట్స్ మేనేజర్ చీకట్ల సత్యనారాయణ, ఛాంబర్ బిల్డింగ్ ట్రస్ట్ కార్యదర్శి పచ్చిగోళ్ళ సురేష్ కుమార్, కూర్మదాసు ప్రభాకర్,రామినీడి మురళీ మోహన్, చలుమూరు శ్రీనివాస్, అల్లూరి శేషనారాయణ రావు,వంటెద్దు సూరిబాబు,

రెడ్డి మణి, పెంకె సురేష్ కుమార్,బాసా భాస్కర రెడ్డి,మద్దాల రవిశంకర్,రోజ్ మిల్క్ రాము, పనసయ్య, నిమ్మలపూడి గోవింద్, కొత్తపేట రాజా, వై శ్రీనివాస్, సిటీఆర్ఐ బాచి, ఆకుల బాలు,వలవల చిన్ని, చాపల రాజు, ఇంకా వివిధ రంగాల ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు విచ్చేసి, వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ,శుభాకాంక్షలు తెలిపారు. అతిధులకు 'కె ఆర్ బిర్యానీ' అధినేత కనకాల రాజా,కనకాల అజయ్ స్వాగతం పలికారు. చికెన్ ఫ్రై పీస్ బిర్యానీ,ధమ్ బిర్యానీ, మటన్ బిర్యానీ, ఫ్రాన్స్ ఫ్రై బిర్యానీ, స్పెషల్ మటన్ బిర్యానీ (బోన్ లెస్), స్పెషల్ ఐటెంగా కొబ్బరి అన్నం కోడికూర,నాన్ వెజ్ మీల్స్, నాన్ వెజ్ కర్రీస్,లభిస్తాయని, పార్సిల్స్ సదుపాయం కూడా ఉందని కనకాల రాజా,కనకాల అజయ్ తెలిపారు.మా ఈ నూతన వ్యాపార ప్రారంభోత్సవ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ఛాంబర్ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు,ఖాతాదారులు, శ్రేయో భిలాషులు, బంధుమిత్రులు విచ్చేసి, మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడాలని ఆశీర్వదించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి సుభాష్‌ను విమర్శించే స్థాయి

వైసీపీ ఇంచార్జ్ సూర్యప్రకాష్‌కు లేదు

మంత్రి సుభాష్‌కు క్షమాపణ చెప్పాలి ▸▸ విమర్శలు వెనక్కి తీసుకుపోతే తగిన బుద్ధి చెబుతాం : ఎస్సీ, బీసీ సంఘాల నాయకుల డిమాండ్

రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ : రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పై వైఎస్ఆర్సిపి పార్టీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ చేసిన ఆరోపణలు ఖండిస్తూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జిల్లా లోని పలు ఎస్సీ,బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామచంద్రపురం వైసీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ చేసిన ఆరోపణలపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ కాటే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మాజీమంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ ఒక దళిత వాలంటీర్ను హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడిగా పోలీసులు అరెస్టు చేసిన నేపథ్యంలో వ్యక్తిగత కారణాలతో మంత్రి సుభాష్ అధికారులపై ఒత్తిడి చేసి తన కుమారుడిని అన్యా యంగా కేసులో ఇరికించారంటూ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ విషయమై రామచంద్రపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ మంత్రి వాసంశెట్టి సుభాష్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తమ మనోభావాలను దెబ్బతీసిందని పలువురు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగా ప్రజా ప్రతినిధిగా సుభాష్ చేస్తున్న సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక పలు ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. తక్షణం ఆ మాట లను ఉపసంహరించుకుని మంత్రి సుభాష్‌కు భేష రతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన బాధితుని కుటుంబ సభ్యులు మంత్రిని కలిసి తమకు న్యాయం చేయాలని కోరగా సుమారు రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న కేసును పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారిని కోరడంతో కేసు పురోగతి సాధిం చింది అన్నారు. హత్యకు గురైన వాలంటీర్ కుటుం బానికి అండగా ఉండాల్సిన నాయకులు, బాధిత కుటుంబానికి సహకరించిన మంత్రిపై బురద చల్లడం కడు విచారమన్నారు. ద్రాక్షారామ గ్రామ సర్పంచి కొత్తపల్లి అరుణ, ఉండూరు వైస్ సర్పంచ్ పి రజనీ కుమార్, వెలంపాలెం సర్పంచ్ టేకుమూడి సత్యనారా యణ, టీడీపి నాయకులు దొంగల శ్రీధర్, మాజీ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్,బీసీ నాయకులు వి.అర్జున్ రావులు మాట్లాడుతూ మంత్రి సుభాష్ ను దళిత ద్రోహిగా చిత్రించి, ఆయనపై లేనిపోని నిందలు మోపటం సరికాదని,మాటలు తక్షణమే ఉపసంహరిం చుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. శిరోమండలం కేసులో ప్రధాన నిందితుడైన తోట త్రిమూర్తులకు అండగా నిలిచిన పిల్లి సూర్యప్రకాష్ దళిత ద్రోహి కాదా అని ప్రశ్నిం చారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ బాబు డ్రైవర్ను చంపి డోర్ డెలివరీ చేసిన పార్టీలో కొనసాగుతున్న మీరు దళిత ద్రోహులు కాదా అని విమర్శించారు. వైయస్ జగన్ పాలనలో దళితులపై ఎన్నో దాడులు జరి గాయని, అక్రమ కేసులు బనాయించారని పెద్ద ఎత్తున ఆరోపించారు. ఎప్పటికైనా బుద్ధి తెచ్చుకుని సక్రమంగా మాట్లాడకపోతే తగిన విధంగా బుద్ధి చెబుదామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం నియోజకవర్గంలోని పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో ఘనంగా ప్రభాస్

పుట్టినరోజు వేడుకలు

రెబల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

యంపిపి పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ : మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ప్రముఖ సినీ నటుడు ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక రెబల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో భాగంగా తొలుత కేక్ కట్ చేసి అభిమానులు సంబురాలు జరిపి ప్రభాస్ కు అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం యూనియన్ నాయకులు రంభాల కార్తీక్ రెబెల్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టుచీర గ్రామంలో యంపిపి పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎరేజర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ప్రము ఖులకు అభిమానులుగా ఉండటం ఒక ఎత్తైతే, వారి ప్రత్యేక రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినంద నీయమన్నారు. ఈ వేడుకల్లో రెబల్ యూత్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు రంభాల కార్తీక్, వాసం రాము, కణితి రాజు, జువ్వల మధు, సతీష్, వాసం రాంబాబు, సవలం శ్రీకాంత్, వెంకటేష్, వీరు, కణితి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం పరిమళించిన వేళ

దాతృత్వం చాటగా...!

క్రీడాకారిణి అఫ్రీన్ కు ఆర్థిక సహకారం అందజేత

పాకాల దుర్గాప్రసాద్ , లక్ష్మి దంపతుల చేతుల మీదుగా

భద్రాచలం, విశ్వంవాయిస్ న్యూస్ : తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అండర్ -16 జావిలిన్ త్రో విభాగంలో భద్రాచలానికి చెందిన ఎస్.కె అఫ్రీన్ ప్రథమ స్థానంలో నిలిచింది. త్వరలో ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం దక్కింది. అయితే ఈ క్రీడాకారిణి తల్లిదండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు. వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ గా వున్న క్రీడాకారిణి తండ్రి మస్తాన్ వలి తన కుమార్తెను భువనేశ్వర్ పంపించలేని ఆర్థిక స్థితిలో ఉండటంతో ఈ విషయం తెలిసిన భద్రాచలం రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ఎస్.కె అజీమ్ ప్రముఖ ఐటిసి పి.ఎస్.పి.డి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ , లక్ష్మి దంపతుల దృష్టికి తీసుకువెళ్లడంతో ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అఫ్రీన్ కు అందజేశారు. అంతేకాకుండా ఆ క్రీడాకారిణి అఫ్రీన్ ను ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో క్రీడాకారిణి తల్లిదండ్రులు వీరికి కృతజ్ఞతలు తెలిపారు. అఫ్రిన్ జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా వెలుగొందాలని దాతలు పాకాల దుర్గాప్రసాద్ , లక్ష్మి దంపతులు ఆకాంక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే

ప్రజా దర్బార్

ఎమ్మెల్యే శిరీష దేవి ▸▸ ప్రజా దర్బార్‌కు అనూహ్య స్పందన

చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి మండలంలోని ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు వెంటనే పరిష్కారానికి అధికారుల సమన్వయంతో పనిచేసి పరిష్కరిస్తామని అన్నారు. ఈ మేరకు చింతూరు లో బుధవారం యం డి ఒ కార్యాలయంలోప్రజా దర్బార్ నిర్వహించారు. సమస్యల వినతి పత్రాలను ఆన్లైన్ చేశారు. ఏ మండలానికి సంబంధించిన వినతి పత్రాలకు వెంటనే సంబధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేశారు. సమస్యలు వెంటనే పరిష్క రించాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 4మండలాల, నాయకులు, యం డి ఒ, తహసీల్దార్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనసేన నాయకులపై

చర్యలు తీసుకోవాలి

ఎంపీడీఓ ఎం. అనుపమ, డ్వామా ఏపీడీ జి. మాధవి, ఏపీఓ జీవీ రమణకుమార్‌లకు యువజన సేవాసంఘం ఫిర్యాదు

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజవర్గం పరిధిలోని కరప మండలం పెనుగుదురు ఫీల్డు అసిస్టెంట్ పులపకూర సునీతను వేధింపులకు గురిచేసి, ఆత్మహత్యా ప్రయత్నం చేసుకునేలా చేసిన జనసేనపార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని, ఫీల్డు అసిస్టెంట్ గా సునీతనే కొనసాగించాలని కోరుతూ మండల అంబేద్కర్ యువజన సేవాసంఘం నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ యువజన సేవాసంఘం నాయకులు చిన్నం వెంకటేశ్వరరావు, దాలిపర్తి శ్రీనివాస్, సవిలే రాజేష్, మాతా అప్పారావు, పులసకూర శుభామహేష్, వజ్రపు కామేశ్వరరావు తదితర ఎస్సీ నాయకులు బుధవారం కరపలో ఎంపీడీఓ ఎం. అనుపమ, డ్వామా ఏపీడీ జి. మాధవి, ఏపీఓ జీవీ రమణకుమార్ లకు తమడిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. విచారణ జరపనిదే ఎవరినీ విధులను తొలగించమని. అదికూడా సునీత కోలుకున్నాకనే సమగ్రంగా విచారణ జరుపుతామని ఏపీడీ, ఎంపీడీఓలు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా మండల ఎస్సీనాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మారినంతమాత్రాన ఉద్యోగులను తొలగిస్తారా, ఇలాగైతే ఏఉద్యోగి బతకలేరని ఆవేదన వ్యక్తంచేశారు. జనసేనపార్టీ నాయకులు వేధింపులువల్ల, ఉద్యోగం తీయించేస్తారన్న భయంతోనే సునీత ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. ఇద్దరు అమ్మాయిలతో ఈఉద్యోగం ఆధారంతోనే బతుకుతున్నారని. ఆకుటుంబానికి అన్యాయం జరిగితే ఎస్సీలంతా ఏకమై ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. దళిత మహిళ కావడమే ఆమె చేసిన నేరమా అని ప్రశ్నించారు. మేట్ గా పనిచేస్తున్న భవానీపాత్ర కూడా ఉందని, ఆమెపై కూడా విచారణ జరపాలన్నారు.

పంటలకు ఎరువులను
అధికంగా వాడటం వలన అర్థాలు ఎదురవుతాయి

అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ : పంటలకు ఎరువులను అధికంగా వాడటం వలన అనర్థాలు ఎదురవుతాయని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయ్ కుమార్ అన్నారు. అంబాజీపేట మండలంలోని వక్క లంక పంచాయతీ లో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రైతులకు పలు సూచనలు చేశారు. పంటలకు ఎరువులను అధికంగా వాడడం వలన పురుగు తెగులు వస్తుందని అన్నారు. రైతులందరూ నత్రజని ఎరువులను తగ్గించు వాడాలని సూచించారు. అదేవిధంగా పంట సాగుపై రైతులకు ఆయన సూచనలు చేశారు. వక్కలంక సర్పంచ్ వాసంశెట్టి రేవతి, ఏడివో డి దుర్గారావు, రైతులు పాల్గొన్నారు.

వాసివి క్లబ్స్ ఇంటర్నేషనల్
గవర్నర్‌గా ఎన్నికైన యెండూరి రాఘవ

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : వాసివి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవి చంద్రన్ చేతుల మీదుగ ప్రమాణ స్వీకారం చేసారు. యెండూరి రాఘవ గత 12 సంవత్సరాలుగా వాసవి క్లబ్స్‌లో వివిధ హోదాలలో సేవలు అందించారు. వీరు ఆంధ్ర ప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ సెక్రటరీ గా , అమలాపురం వెంకటేశ్వర స్వామి గుడికి ధర్మకర్తల మండలిగా గుడి అభివృద్ధి ప్రధాన పాత్ర వహించారు. ఆమె భర్త యెండూరి రాఘవ నాగేశ్వరరావు ఐ అండ్ బ్లడ్ ' బ్యాంక్' ను స్థాపించి రక్తదానం, నేత్రదానాలను ప్రోత్సహిస్తున్నారు. యెండూరి రాఘవ నాగేశ్వరావు సేవలను ఆదర్శంగా తీసుకోవాలి వారి సేవలు మరువలేనివి అని ప్రజానీకం కొనియాడుతున్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
గురువారం/24/అక్టోబర్/2024
www.viswamvoice.com

అధికారమే లక్ష్యంగా పని చేయాలి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు

రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ : 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలోనూ అటు కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు పని చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు పిలుపు నిచ్చారు బుధవారం పట్నంలో స్థానిక ఆర్ఆర్ గ్రాండ్ నందు రామచంద్రపురం నియోజవర్గ ఇన్చార్జి కోట శ్రీనివాసరావు అధ్యక్షులు జరిగిన రామచంద్రపురం నియోజవర్గ కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ఏపీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసు హాజరయ్యారు వారు మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ వారేనని జగన్మోహన్ రెడ్డి ఏకపక్ష పోకడలతో వైసిపి అధికారం కోల్పోయిందని అన్నారు రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ వైయస్ షర్మిల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్వవైభవ వైభవానికి కృషి చేస్తున్నారని రాష్ట్రంలో అటు వైసిపి ఇటు టిడిపి రెండు పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శించారు రాష్ట్రంలో షర్మిల కేంద్రంలో రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి కావడం తద్యమన్నారు కార్యక్రమంలో ఆర్ది కాన్ మెహతాబ్ తదితరులు పాల్గొన్నారు నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైస్సార్సీపీ నాయకులపై తప్పుడు కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదు

- కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది - వైస్సార్సీపీ నాయకులపై నిరధారణ లేని కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు - వైస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు పార్టీ అండగా ఉంటుంది
- కూటమి ప్రభుత్వంపై మండి పడ్డ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్

అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొనుకు బాపూజీ స్వగృహం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరల సమావేశంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ వైస్సార్సీపీ నాయకులతో కలిసి మాట్లాడారు. రాష్ట్రం లో వైస్సార్సీపీ నాయకులపై అన్యాయం, నిరాదారణ లేని కేసులు పెట్టి జైలుకి పంపుతున్నారని కూటమి ప్రభుత్వం తీరు పై ఇజ్రాయెల్ మండిపడ్డారు. 2021లో తెలుగుదేశం కార్యాలయం పై మాజీ ఎంపీ నందిగం సురేష్ పై అన్యాయం,నిరాధార కేసులు పెట్టి జైలు కి పంపారాని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ 33 సంవత్సరాల రాజకీయ జీవితం లో మచ్చ లేని నాయకుడుగా విశ్వరూప్ ఉన్నారని రెండు సార్లు మంత్రి గా ఒకసారి ఎమ్మెల్యేగా పని చేసి ఎవ్వరని కూడా తప్పుడు కేసుల్లో ఇరికించలేదని ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ అన్నారు. 2022లో దళిత యువకుడు జనిపల్లి దుర్గాప్రసాద్ హత్యకు గురు ఐయ్యుడు. మంత్రి సుభాష్ ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ విశ్వరూప్ బాధితుని ఇంటికి వెళ్లి కేసు విత్ డ్రా చేసుకోమని విత్ డ్రా చేసుకుంటే రెండు ఎకరాల భూమి ఇస్తానని అన్నారని సుభాష్ అన్నారు. మృతుని భార్య శ్రావణి సంధ్య వీడియోలో మాట్లాడుతూ నా దగ్గరకి ఎప్పుడు విశ్వరూప్ రాలేదని, అప్పుడప్పుడు శ్రీకాంత్ వచ్చేవారని, నేను డైరెక్ట్ గా అధికారులు వద్దకే వెళ్లి ఫిర్యాదులు చేసానని ఆమె అన్నాదని ఇజ్రాయెల్ అన్నారు. గతంలో కేసు విచారణ చేసి మరుగున పడేసారు. కొత్తగా కూటమి ప్రభుత్వం వచ్చి రాజకీయ కక్ష గా మాజీ మంత్రి విశ్వరూప్ రాజకీయ మనుగడ దెబ్బ తీసేందుకు వారి కుటుంబం పై బురద జల్లి నిరదారణ లేని కేసు విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్‌పై పెట్టి అరెస్ట్ చేసి జైలు కి పంపించారాని ఎమ్మెల్సీ ఇజ్రాయెల్ అన్నారు. టీడీపీ మేను ఫెస్టో లో సూపర్ సిక్స్ పథకాలు పెట్టి గెలిచిన తరవాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా తప్పుడు వాగ్దానాలు ఇచ్చారని, ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఇజ్రాయెల్ అన్నారు. కూటమి ప్రభుత్వం దళితులు, బలహీన వర్గాల ప్రజల పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకి గురి చేస్తున్నారని,ఈ కూటమి ప్రభుత్వం ఎన్నాళ్ళో నిలబడదని అన్నారు. వైస్సార్సీపీ పార్టీ 95 శాతం దళితులు పార్టీ కట్టుబడి ఉన్నారని కూటమి ప్రభుత్వం కక్ష పెట్టి దళితులను అణచి వేయాలని వైస్సార్సీపీ పార్టీ ని లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. త్వరలో మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్ నిరదారన కేసు నుంచి బయట పడతారని, నిర్దోషిగా వస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషరావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ, యళ్లమెల్లి బోసు, సాధనల వెంకటరావు,తిక్కా ప్రసాద్, చింతా రామకృష్ణ, బొంతు సత్యనారాయణ, నాతి శ్రీనివాసరావు, పెనుమాల విక్రమ్, గోసంగి వెంకటేస్వరరావు, కంపని రాజేష్, కొనుకు బాబురావు, తుట్టెపు బాబీ,తదితరులు పాల్గొన్నారు.

పల్లె పండుగ ప్రగతికి అండగా..

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా, విలసవిల్లి, భీమనపల్లి, నంగవరం గ్రామాల లో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేసిన, అమలాపురం నియోజక వర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఈ మండల అధ్యక్షులు అరిగెల నానాజీ, రాష్ట్ర నాయకులు, భీమనపల్లి గ్రామ సర్పంచ్ దేశంశెట్టి నాగ రత్నకుమారి, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, చిక్కం ఉమేష్, కంకటాల రామం, మంచుం బాబి, యాళ్ల సత్తిబాబు, నాగిరెడ్డి సత్తాబాబు, జనసేన నాయకులు ఆకుల సూర్యనారాయణమూర్తి, ఎ. వేమవరప్పాడు గ్రామ సర్పంచ్ వాకపల్లి వెంకటేశ్వర రావు గొల్లవిల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు, గుత్తుల నాగేశ్వరరావు, పెయ్యాల దుర్గారావు, బసవా వెంకటేశ్వరరావు, చిక్కం నాని తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని తొలగించడం అవమానకరం

అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్: అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు చౌరస్తాలో చాలా సంవత్సరాలు నుండి ఉంటున్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తిలగించడం హేమమైన చర్య అని అంబాజీపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగం లో ముందుకు తీసుకెళ్లిన ఘనత రాజీవ్ గాంధీదే అన్నారు దేశం కోసం ప్రాణాలు ఇచ్చింది రాజీవ్ గాంధీనే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రజివ్ గాంధీ విగ్రహాన్ని తీసిన చోటే మళ్ళీ యాదవిధిగా విగ్రహాన్ని పెట్టాలని పుల్లేటికుర్రు గ్రామపంచాయతీ కార్యదర్శికి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్లతో కూడిన పత్రాన్ని ఇచ్చారు. లేని పక్షంలో కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్‌కి, పార్టీ పెద్దలకు ఈ విషయాన్ని తీసుకువెళ్తామని మరింత ఉద్యమం ఉదృతం చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచవరపు శివన్నారాయణ, మూలపర్తి మోహన రావు, నెల్లి వెంకటరమణ, అదుర్తి నారాయణ మూర్తి, కడలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

40వ సారి రక్తదానం చేసిన వర్రే శేషు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఒక మహిళ ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ బ్లడ్ అర్జెంట్ కావడంతో అమలాపురంలో అందుబాటులో లేకపోవడంతో పేషెంట్ తాలూకా ఫోన్ చేసిన వెంటనే బుద్దాల బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి 40 వ సారి రక్తదానం చేసిన టౌన్ వైడ్ అల్లు అర్జున్ ఫ్యాన్స్ అధ్యక్షుడు వర్రే శేషు. నలభై (40)సార్లు రక్తదానం చేయాలి అంటే మనిషికి ఎంత ధైర్యం కావాలి, నేను మాత్రమే బ్రతికితే ఎలా నాతో పాటు నలుగురూ ఆరోగ్యగా బ్రతకాలి అనుకునే నీలాంటి మంచి మనిషికి, నీ మానవత్వానికి, ప్రజానీకం నీకు చెయ్యెత్తి జోహార్లు కొడుతుంది బిడ్డా, నిన్ను ఆదర్శంగా తీసుకుని నీకులా మానవత్వం కలిగి రక్తదానం చేస్తున్న మంచి మనుషులు అందరికీ ఈ ప్రజలు ఎప్పటికీ రుణ పడే ఉంటారు మిత్రమా..


వాలంటరీ బ్లడ్ సంఘం
అమలాపురం
రక్తదానం చేద్దాం - ప్రాణ దాతలుగా నిలుద్దాం

దేశ అభివృద్ధి బిజెపికే సాధ్యం..

అమలాపురం అసెంబ్లీలో సభ్యత్వాలు నమోదు

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : దేశ అభివృద్ధి కేవలం బిజెపికి మాత్రమే సాధ్యమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అన్నారు అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. అమలాపురం అసెంబ్లీ లో గడియార స్తంభం సెంటర్ వద్ద ఆన్ లైన్ సభ్యత్వాలు నమోదు చేసారు. యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర గౌడ్ అద్యక్షతన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు ఆద్వర్యంలో అధిక సంఖ్యలో మోడీ కుటుంబ సభ్యులుగా సభ్యత్వాలు చేయించడం జరిగింది. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర అద్యక్షురాలు పురందేశ్వరి పిలుపు మేరకు జిల్లా అద్యక్షులు యాళ్ల దొరబాబు సూచనలతో జిల్లాలో సభ్యత్వాలు జోరందు కున్నాయని తెలిపారు. అమలాపురం అసెంబ్లీలో 12000 సభ్యత్వాలు పూర్తయ్యాయని అన్నారు మోదీ పేదలకోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టారని పేర్కొన్నారు.రాష్ట్రభివృద్ధికి వేలకోట్ల రూపాయిలు ఇచ్చారని పేర్కొన్నారు .వాటి ద్వారా రాష్ట్రంలో పల్లెలు నుండి పట్టణాలు అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నాయని కోన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా కన్వీనర్ అరిగెల తేజ వెంకటేష్ గణాల సాయి బొంతు ఉదయ్ పాటి సత్తిరాజు దాట్ల సుబ్బరాజు బండి శ్రీనివాస్ చిట్టూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాణాసంచా విక్రయాల్లో
భద్రత ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు

అర్.డి.ఒ. కె.మాధవి

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : బాణాసంచా విక్రయాల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవని స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారిని కె.మాధవి సంబంధిత అధికారులకు విక్రయదారులకు స్పష్టం చేశారు. దీపావళి పండుగ నేపథ్యంలో భద్రత అంశంపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కార్మిక శాఖల అధికారులతో మంగళవారం స్థానిక ఆర్డీవో కె.మాధవి తమ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపావళి బాణాసంచా తయారీదారులు, విక్రయదారులు సురక్షితమైన వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు అన్ని ప్రామాణిక భద్రతా చర్యలను పటిష్టంగా పాటించాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా దీపావళి బాణాసంచా తయారీ కేంద్రాల్లో వృద్ధులు, మహిళలు, బాలలతో పని చేయించకూడదని శిక్షణ పొందిన కార్మికులను మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశిస్తూ, ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు విధిగా అందుబాటులో ఉంచాలని ఆమె సూచించారు. ఎక్కడ ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా ఏర్పాట్లు పటిష్టం గావించాలని అధికారులను ఆదేశించారు. బాణాసంచా విక్రయాలను అనుమ తించిన ప్రదేశాలలో, నిర్దేశించిన సమయంలో మాత్రమే విక్రయాలు పూర్తి లైసెన్సులు అనుమతులు పొంది జరుపుకోవాల్సిన ఉంటుందన్నారు. మండల స్థాయిలో తహసీల్దార్, పోలీస్ అధికారులు విస్తృత స్థాయి తనిఖీలు చేప ట్టాలని, నిబంధనలను అతిక్రమించి బాణాసంచా తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై చర్యలు చేపట్టాలని ఆర్డీవో కె.మా ధవి తహశీల్దార్లను ఆదేశించారు. తయారీ, విక్రయ కేంద్రాలలో నిర్దేశించిన పరిమాణంలో మాత్రమే బాణాసంచా నిల్వలు ఉండాలని, అక్రమ తయారీకి, నిల్వలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారి సమాచా రం ఉంటే వెంటనే పోలీస్ రెవెన్యూ సిబ్బందికి తెలి యపరచాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సమావేశం లో జిల్లా అగ్నిమాపక అధికారి ప్రసాద్, అమలాపురం డివిజన్ తహసీల్దారులు, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్ట ర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, బాణా సంచా తయారీ దారులు, బాణా సంచా విక్రయదారులు తదిత రులు పాల్గొన్నారు.

రైతుకు కనీస మద్దతు ధరలను కల్పించేందుకు పాటు పడాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : ముమ్మిడివరం అక్టోబర్ 23: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నియమించిన సిబ్బంది ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్వయించుకొని కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాతి పేర్కొన్నారు. బుధవారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల నందు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు సిబ్బందికి సాంకేతిక శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం రైతు కల్లాలోని ధాన్యం తేమశాతం, నూక శాతం కనుగొనే సాంకేతిక పరిజ్ఞానాన్ని టెక్నికల్ సిబ్బంది అన్వయించుకుని, పారదర్శకత జవాబుదారీతనం, అంకితభావంతో ఆరుగాలం శ్రమించి పండించిన రైతుకు కనీస మద్దతు ధరలను కల్పించేందుకు పాటుపడాలని ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో గతంలో మాదిరిగా కాకుండా ఒకే కంపెనీ వారు మిల్లుల వద్ద, మరియు కొనుగోలు కేంద్రాల వద్ద తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలను క్యాలిబ్రేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని ఇకపై ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, మిల్లర్ల వద్ద తేమ శాత పరికరాలలో వ్యత్యాసాలు ఉత్పన్నం కావని ఆమె స్పష్టం చేశారు. డిజిటల్ అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అన్వయించుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలో ఉన్న 376 రైతు సేవ కేంద్రాలను 219 క్లస్టర్ గా విభజించడం జరిగిందని ఈ క్లస్టర్లలో 219 మంది సాంకేతిక సహాయకులను, 219 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లను, 66 మంది హెల్పర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఈ నెల 21 మరియు 23 తేదీలలో సాంకేతిక శిక్షణ తరగతులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌర సరఫరాల శాఖ బాల సరస్వతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్, సహాయ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ
కేంద్రాల ద్వారా
ధాన్యం
సంబంధిత సిబ్బందికి
తరగతులు
2025

అందరినీ అలరించే చిత్రం 'క'

కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : 'క' అనే సినిమా అన్ని వర్గాల వారిని అలరిస్తుందని వర్ధమాన నటుడు కిరణ్ అబ్బవరం అన్నారు. సినిమా ప్రచార కార్యక్రమంలో భాగం గా బుధవారం కాకినాడ వచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 'క' అనే సినిమా వినోద భరితంగా ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆహ్లాదపరుస్తుందన్నారు. ఈ నెల 31న దీపావళి పండుగ సందర్భంగా థియేటర్లలో విడుదల అవుతుందన్నారు. కెఎ ప్రొడక్షన్స్‌లో వచ్చే ఈ సినిమాకు రచయిత, దర్శకుడు సుజిత్, సందీప్, నిర్మాత చింతా గోపాలకృష్ణరెడ్డి వ్యవహరిస్తున్నారని తెలిపారు. పలువురు అభిమానులు ఆయనతో సెల్ఫీలు తీసుకున్నారు.

ఓఎన్‌డీసీపై వీడియో కాన్ఫరెన్స్

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : వివిధ వ్యాపారులు, తయారీదారులందరూ ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ)లో ఉత్పత్తులను ఆన్‌బోర్డింగ్ చేసే ప్రక్రియపై మున్సిపల్ కార్పొరేషన్‌ల కమిషనర్లతో బుధవారం మెప్మా ఎండీ తేజ్‌భరత్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓఎన్‌డీసీ ప్లాట్‌ఫారమ్‌లో ఉత్పత్తులను ఆన్‌బోర్డింగ్ చేసే ప్రక్రియ మరియు మార్కెటింగ్ వ్యూహం, డిమాండ్ ఉత్పత్తి ప్రక్రియపై వర్చువల్ శిక్షణ నిర్వహించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులు విక్రయించుకునేలా పలు సూచనలు చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో కాకినాడ నగరపాలక సంస్థ టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

క్రీడలు విద్యార్థుల స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది

- శాసనసభ్యులు వనమాడి కొండబాబు

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : క్రీడలు విద్యార్థులలో స్వీయ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ జగన్నాధపురం అన్నవరం సత్యదేవ ఉమెన్స్ కాలేజీలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని టైక్వాండ మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ కాలేజీ పోటీలను ఎమ్మెల్యే కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడలో జాతి స్థాయి క్రీడాకారులు ఉన్నారని, క్రీడలో రాణించి స్పోర్ట్స్ కోటా ద్వారా అనేక ఉన్నతమైన లక్ష్యాలను సాధించి స్థిరపడ్డారని, సుమారు రూ. 66 కోట్ల రూపాయలతో కాకినాడ జగన్నాధపురంలోని నూతనంగా స్టేడియంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చాలా మంది శరీర దృఢంగా ఉన్నవారికి కరోనా దగ్గరికి రాలేదని, దృఢంగా లేనివారు కరోనా బారిన పడి మరణించారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనంతలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎం. సువర్చల, ఆదికవి నన్నయ యూనివర్సిటీ అబ్జర్వర్ వర్మ తదితరలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ వసంత లక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ పరిమళారాణి , కోచ్ లక్ష్మణ్, చింత సతీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీష దేవిని కలిసి పోలవరం నిర్వాసితుల

సమస్యలు వివరించిన జనసేన తెలుగుదేశం నాయకులు

- పోలవరం స్ట్రక్చర్ వేల్యూషన్ లోని లోటుపాట్లను వివరించిన జనసేన, తెదేపా నాయకులు
- కూనవరంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు స్టాఫ్ నర్సులను, ఏర్పాటు చేయాలని వినతి

కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్ ని చింతూరు లోని ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా కూనవరంలోని పలు సమస్యల గురించి వివరించడానికి కూనవరం మండలం తెలుగుదేశం నాయకులు జనసేన నాయకులు, కూనవరం సర్పంచ్ హేమంత్ కలవడం జరిగింది. ముఖ్యంగా కూనవరం పంచాయితీ లోని పోలవరం స్ట్రక్చర్ సర్వే లోని లోటుపాట్ల గురించి వివరించడం జరిగింది. వెంటనే స్పందించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం భాస్కర్ పోలవరం డిటిని, డి ఈ ని పిలిపించి వివరణ కోరడం జరిగింది. స్ట్రక్చర్ వ్యాల్యూషన్‌లోని ఏ సమస్య అయినా మూడు రోజుల వ్యవధి గడువులోపు పూర్తి చేయాలని లేకపోతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పి, అన్నిరకాలుగా న్యాయం జరిగేలా చేస్తానని ఆందోళన అవసరం లేదని కూటమి నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. అదే విధంగా కూనవరం సర్పంచ్ హేమంత్ కూనవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు స్టాఫ్ నర్సులు లేక వైద్యులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేయగా కొద్దిరోజుల్లోనే స్టాఫ్ నర్సును నియమిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కూనవరంలోని కొత్త సచివాలయం మిగిలి ఉన్న కొద్ది పనిని పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కూనవరం మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, జనసేన మండల ఉపాధ్యక్షుడు బుడుగుల బద్రి, కూనవరం సర్పంచ్ హేమంత్, తెలుగుదేశం నాయకులు గడ్డి పాటి ప్రసాద్, సాయిలి రాజేష్ తదితరులు ఉన్నారు.

చంద్రన్న భీమా లబ్ధిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

- గత ప్రభుత్వ హయంలో నిలిచిన పథకం
- రోడ్డున పడ్డ బాధిత కుటుంబాలు
- ఎమ్మెల్యే శిరీషదేవికి వినతిపత్రం అందజేసిన కణితి మధు



ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ : గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం చంద్రన్న భీమా సౌకర్యం కల్పించి భీమా ద్వారా ఎన్నో కుటుంబాలను ఆదుకుందని , తర్వాత అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ ప్రభుత్వ హయాంలో చంద్రన్న భీమా పథకం నిలిపి వేయడంతో బాధిత కుటుంబాలు చెట్టుకొకరు, పుట్టకొకరై రోడ్డున పడ్డారని , ఆ పథకాన్ని నిలిపి వేయడం దురదృష్టకరమని ఎటపాక తెదేపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కణితి మధు ఆవేదన వ్యక్తం చేశారు. చింతూరు ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో పాల్గొన్న రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కు పలు సమస్యలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం పంచాయతీ వార్డ్ సభ్యులు మిడియం సురేష్ , రాములు , వెంకయ్య , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వే సమస్యలు పరిష్కరించుటకే గ్రామ సభలు : తహసీల్దార్ సత్యనారాయణ

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: భూ సర్వే నిర్వహించినప్పుడు నష్టపోయిన రైతుల సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు తహసీల్దార్ ఎన్ సత్యనారాయణ తెలిపారు. బుధవారం జి. భావారం గ్రామంలో ఎంపిటిసి మద్దాల ధనలక్ష్మి, ఉప సర్పంచ్ పి రాజు అధ్యక్షతన రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ డి.దుర్గా ప్రసాద్, ఆర్ పవన్, మండల సర్వేయర్ ఎస్ రూపవతి ఆధ్వర్యంలో భూ సర్వే సమస్యలు పరిష్కరించుటకు గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు తమస్వాధీనంలో ఉన్న భూములు, పక్కభూముల్లో కలిసిపోయి నా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు కూటమి నాయకులు వై రామకృష్ణ, జి వెంకటలక్ష్మి నారాయణ, అనిశెట్టి గంగాధర్, కొండేపూడి పాండవులు, వీఎస్ వి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామపంచాయతీలను

తెలంగాణలో కలపాలి

- ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పర్యటనను విజయవంతం చేయండి
- తెలంగాణ జనసమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకరరావు

భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను భద్రాచలంలో కలిపితేనే భద్రాచలం అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలంలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టాయిలెట్లను, వాకింగ్ ట్రాక్, ఫ్లడ్ లైటింగ్, వాల్ హైట్ పెంచే విధంగా ఏర్పాటు చేయాలని , ప్రతినిత్యం కొన్ని వందలమంది ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తుంటారని, వారికి కనీస ఏర్పాట్లు కూడా లేవన్నారు. ఈ క్రీడా మైదానంలో ఎన్నో గిరిజన క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారని , క్రీడల్లో పాల్గొనే విద్యార్థినీలు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని , అలాగే త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన రాముడు నడయాడిన ఈ ప్రాంతం టిఆర్ఎస్ హయాంలో వివక్షతకు గురైందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనించకుండా వెంటనే రూ.150 కోట్లు కేటాయించి పట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఏటా రెండు మూడు సార్లు వరద ముంపుకు గురై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని , తక్షణమే పట్టణంలో కరకట్ట నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ అయిన తర్వాత మొట్టమొదటి సారిగా భద్రాచలం విచ్చేస్తున్నందున ఈ పర్యటనను విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు , తెలంగాణ ఉద్యమకారులు, విద్యావంతులు , మేధావులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. 24వ తేదీ సాయంత్రం భద్రాచలం విచ్చేస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలకాలని కోరారు. 25 ఉదయం భద్రాచలం రామయ్యను దర్శించుకున్న అనంతరం ఆయన పాల్వంచలో జరిగే ఓ ప్రైవేట్ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతారని ఆయన తెలిపారు.

అగ్ని బాధిత కుటుంబానికి

'ముదునూరి' విరాళం

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్: అధికార తెలుగు దేశం పార్టీని వీడి ఇటీవల కాలంలో తాజాగా ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదునూరి మురళీ కృష్ణంరాజు ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటున్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించారు. ఇదే నియోజకవర్గంలోని శంఖవరం మండలం అచ్చింపేట పంచాయతీలో చింతపల్లి అప్పలరాజు కుటుంబానికి చెందిన ఇల్లు ఇటీవలనే ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతం ప్రమాదానికి గురై దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న మురళీ కృష్ణంరాజు ఆ అగ్ని బాధిత కుటుంబాన్ని ఇతోధికంగా ఆదుకోవాలనే సదుద్దేశంతో మానవతా దృక్పథంతో ఆ కుటుంబానికి రూ. 10,000 నగదు, 25 కేజీల చొప్పున రెండు బియ్యం బస్తాలను తన వంతు విరాళంగా బుధవారం అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చింపేట సర్పంచ్ బొట్టా చైతన్య, వజ్రకూటం సర్పంచ్ సగురు గుర్రాజు, గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరాల శ్రీనివాస రావు, ఈగల రాజు, ఈగల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా నర్సింగ్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు

- అధ్యక్ష, కార్యదర్శిగా బురిగా విజయ లక్ష్మి, బోడే రాణి...
- అభినందించిన ఎపి ఎన్జీవో సంఘ నాయకులు..

కాకినాడ సిటీ , విశ్వం వాయిస్ న్యూస్ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ నర్సింగ్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. కాకినాడ ప్రభుత్వ గవర్నమెంట్ ఆసుపత్రిలో జరిగిన ఎన్నికలలో జిల్లా అధ్యక్షురాలుగా బురిగా విజయ లక్ష్మి , ఉపాధ్యక్షురాలుగా బోడే రాణి జిల్లా , జిల్లా కార్యదర్శిగా గట్టు ప్రమోద , జిల్లా కోశాధికారిగా కాకి వెంకట పరమేశ్వరి విజయం సాధించారు. ఐదు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన పదవులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఏ.పి.ఎన్.జి.జి. ఓ . సంఘం అధ్యక్షులు గుద్దటి రామామోహన రావు, జిల్లా కార్యదర్శి పి.వెంకట కృష్ణ కార్యదర్శి , రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు , సరేళ్ళ చంద్రరరావు, కాకినాడ యూనిట్ అధ్యక్షులు ఎ.సత్తిరాజు శుభాకాంక్షలు తెలిపారు.

భారీ అన్నదానం

కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ వద్ద గల కనకదుర్గ ఆలయం వద్ద విజయదశమి పండుగను పురస్కరించుకుని బుధవారం భారీ అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ సమస్త జీవకోటి దుర్గా స్వరూపమేనని, దుర్గా మాతను పూజిస్తే దుర్గతులు తొలగి ఆయురారోగ్యాలతో జీవిస్తారని అన్నారు. విజయదశమి పండుగను పరిష్కరించుకుని దేశవ్యాప్తంగా హిందువులంతా అమ్మవారిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించారని అన్నారు. అందులో భాగంగా ఈరోజు ఆలయ నిర్వాహకులు వెంకటరమణ ఆధ్వర్యంలో శ్రీనివాస్, రమేష్ వంటి దాతల సహకారంతో అన్నదానం ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ఆలయ నిర్వహకులు వెంకటరమణ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం వలన అరిష్టాలు నశించి ఆయురారోగ్యాలు కలుగుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల రైతుల

సమస్యలు పరిష్కరించాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ
- పాదెం వీరయ్యను కలిసి వినతిపత్రం అందజేత

భద్రాద్రి కొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ : జిల్లా పరిధిలోని బూర్గంపాడు మండలంలో ఉన్న పోడు రైతులకు భూములపై హక్కులు కల్పించాలని కోరుతూ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా వెంకటనారాయణ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలంలో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యను తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ బూర్గంపాడు పోడు రైతులకు హక్కులు కల్పించాలని , గత 30 సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను గత బిఆర్ఎస్ ప్రభుత్వం దౌర్జన్యంగా వ్యవహరించి మన కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చిన తర్వాత పోడు రైతుల సమస్యల విషయాన్ని పరిష్కరించి ఆక్రమించుకున్న ఫారెస్ట్ అధికారుల నుంచి తిరిగి వారి పోడు భూములను రైతులకు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు , పీసీసీ సభ్యులు తాళ్లూరి చక్రవర్తి , బూర్గంపాడు పోడు రైతులు పాల్గొన్నారు.

త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శాంతి భద్రతలపై

సిఐ సత్యనారాయణ సమీక్ష

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పై మహిళా పోలీసు సిబ్బంది తో సి ఐ కె వి ఎస్ సత్యనారాయణ సమీక్ష నిర్వహించారు. బుధవారం సినిమా రోడ్డు లో స్టేషన్ ఆవరణ లో నిర్వహించిన సమీక్షకు పలువురు మహిళా పోలీసు సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా గా సి ఐ సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే దీపావళి పండుగా దృష్ట్యా అక్రమ బాణా సంచా నిల్వలు ఉంటే తక్షణం సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గా గంజాయి అమ్మకాలు, శాంతి భద్రతలు కు విఘాతం కలిగించే అంశాలు ఏమైనా ఉంటే సమాచారం ఇవ్వాలని చెప్పారు. బహుళ అంతస్తుల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని అన్నారు. ప్రతి వారం ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సాంబమూర్తి నగర్, రాగం పేట, పల్లం రాజునగర్, సూర్యనారాయణ పురం తదితర ప్రాంతాలకు చెందిన మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కూచిపూడి వారి

మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న బత్తుల

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లాసీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామానికి చెందిన కూచిపూడి ముని కోటేశ్వరావు, మౌనిక వీరి ఆహ్వానం మేరకు వారి కుమారుడు మొదటి పుట్టినరోజు వేడుకలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

BORE WELL DEDICATION
Chipurapalli - village
SITANAGARAM (M.D) E.G.Dt. A.P. INDIA
Sponsored By
Raj International Ministries

ఐజిఎం మినిస్ట్రీస్ తరపున

చీపురుపల్లిలో మంచినీటి పైపు

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామంలో పాస్టర్ సత్యానందం చర్చ్ బిల్డింగ్ స్థలములో రాజ్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీ అధినేత గెల్లా రాజ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామములో మంచినీటి పైపు వేయడం జరిగింది. ఈ మంచినీటి పైపు గ్రామానికి చాలా ఉపయోగపడుతుందని స్థానికులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.స్థానిక దైవ సేవకులు సత్యానందం,వారి స్థానిక సంఘం,గ్రామస్తులు రాజ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతులకు సేంద్రీయ అధునాతన

వ్యవసాయంపై అవగాహన : మల్లికార్జునరావు

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : గ్రామాల్లో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు సేంద్రియ, అధునాతన వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నట్లు వ్యవసాయశాఖ ఏడిఏ మల్లికార్జునరావు తెలిపారు .బుధవారం మండలంలోని కోరుకొండ, బూరుగుపూడి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నాం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులతో పాటు శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో రైతులకు వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సేంద్రీయ, అధునాతన వ్యవసాయంపైన అవగాహన కల్పిస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని స్థానికంగా తమకు నచ్చిన మిల్లుకు పంపించవచ్చని, ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదు 48 గంటల్లో జమ చేస్తుందన్నారు. రైతులు జిపిఎస్ ఉన్న వాహనాల ద్వారానే ధాన్యాన్ని మిల్లులకు పంపించాలన్నారు. పీఎం కిసాన్ లో ఎవరికైనా డబ్బులు రాకపోయినట్లయితే రైతు సేవా కేంద్రం వద్దకు వచ్చి తమ పాస్ బుక్, ఆధార్ కార్డ్ ఇచ్చినట్లు అయితే సరిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ గణేష్,వ్యవసాయశాఖ అధికారిణి గౌరీదేవి, ఉద్యానశాఖ అధికారిణి రీణి, బదిరెడ్డి దొర, మోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అణిచివేయాలనుకుంటే.. తిరుగుబాటు తప్పదు..

- ఇల్లపల్లిలో జరిగిన సంఘటనే ఇందుకు తార్కాణం - ప్రజలు అవకాశం ఇచ్చారు సక్రమంగా పాలించండి మన్ననలు పొందండి - దౌర్జన్యాలు... దాడులతో డైవర్షన్ పాలిటిక్స్ ఎల్లకాలం చెల్లవు - ప్రజలకు చేసిన మేళ్లు ధైర్యంగా చెప్పుకోగలి గేది ఒక్క వైయస్సార్ సిపి కార్యకర్త మాత్రమే - అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న వేణు, కన్నబాబు, రాజా

అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్: కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని, ఎన్డీఏ కూటమి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తే తిరుగుబాటు తప్పదని జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ,కురసాల కన్నబాబు,రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు.. బుధవారం ఉదయం అనపర్తి నియోజకవర్గం బలభద్రపురం ఎమ్మెస్సార్ కన్వెన్షన్ హాలు నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేసే దిశగా వేసిన అడుగులలో భాగంగా పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, తూర్పుగోదావరి జిల్లా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, కాకినాడ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కన్నబాబులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు.

కార్యకర్తలకు అండ,దండగా పార్టీ నాయకత్వం...

– రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతున్న రెడ్ బుక్ రాజ్యాంగానికి అనుగుణంగా అనపర్తి నియోజకవర్గంలో జరిగిన దాడులు, దౌర్జన్యాలు, కక్ష సాధింపులు రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటితం అయ్యాన్నారు. అధికారంలో ఉన్న సమయంలో పార్టీ శ్రేణులు ఎదుర్కొన్న కష్ట, నష్టాలు అందరికీ తెలుసునని రాబోయే రోజుల్లో ఆ తరహా వ్యవహారాలకు చోటు లేకుండా పార్టీ అధినాయకత్వం నుండి, మా వరకూ అందరూ కార్యకర్తలకు అండగా నిలవడం జరుగుతుందన్నారు.

నిజాన్ని మాట్లాడే జగన్ ను నిలబెట్టుకోవల్సిన అవసరం మన అందరిపై ఉంది

– మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు వేణు

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఐదేళ్లపాటు రాష్ట్ర ముఖ్య మంత్రిగా సంక్షేమ పాలనను అందించిన నిజాన్ని మాత్రమే మాట్లాడే జగన్‌ను నిలబెట్టుకోవల్సిన అవసరం మన అంద రిపై ఉందని తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లిబోయిన వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అనపర్తి నియోజకవర్గ పరిధి లోని నాలుగు మండలాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ

జిల్లా మేనేజ్మెంట్ సమావేశం

- నవంబర్ 7న క్యాన్సర్ అవగాహన సదస్సు
- జిల్లా సెక్రెటరీ జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహణ

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రానున్న కాలంలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ జక్కంపూడి విజయ లక్ష్మి పేర్కొన్నారు... బుధవారం నాడు కోటిపల్లి బస్టాండ్ సమీపంలో రెడ్ క్రాస్ సొసైటీ భవనం నందు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ జక్కంపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సభ్యుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు వివిధ సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా నవంబర్ 7వ తేదీన క్యాన్సర్ డే సందర్భంగా రాజమహేంద్రవరం కోటగుమ్మ సెంటర్లో క్యాన్సర్ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్నామన్నారు.. రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వాలు పెంచే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా అందరినీ భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లంక సత్యనారాయణ, సింగ్ నరేష్ కుమార్ రాజు, రెడ్డి, డాక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పి.డి.ఎస్.యు విద్యార్థి ఉద్యమంలో విప్లవోద్యమాల వేగుచుక్క

- పి.డి.ఎస్.యు 50 వసంతాల(గోల్డెన్ జూబ్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ
- రాజమండ్రి 28న జాతీయసభను జయప్రదం చెయ్యండి
- పిడిఎస్ యు జాతీయ ఆర్గనైజెషన్ కమిటీ పిలుపు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి డి ఎస్ యు) 50 వసంతాల పోస్టర్ లను రాజమండ్రి ప్రెస్ క్లబ్ నందు పి.డి.ఎస్.యు పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు పీ టాన్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వర రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పి.డి.ఎస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.భాను అధ్యక్షత వహించారు. ఈ నెల 28న రాజమండ్రిలో అనం రోటరీ హాల్ లో జాతీయ సభ జరుగుతోంది, దీనికీసభా అధ్యక్షులు ఎస్.కిరణ్ కుమార్ పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎండీ రఫీ,వక్తలు పి.టాన్య సీ పీ ఐ(ఎమ్ ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర నాయకులు, ప్రొఫెసర్ టి సత్యనారాయణ ,ఎం రామకృష్ణ పిడిఎస్‌యు జాతియ కన్వీనర్, రమేష్ పట్నాయక్ సేవ్ ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు హృదయరాజ్, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు చీకట్ల వెంకటేశ్వరరావు , పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వెంకటరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎ.సాంబ,జాతీయ నాయకుడు విజయ్ కన్నా, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు టి.ప్రకాష్ ,పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పి.అనసూయ,అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యదర్శి వి.బీమశంకర్,ఇతర రాష్ట్ర నాయకులు ప్రతినిదులు సందేశాలు, అరుణోదయ కళాకారుల కలరూపాలు ఉంటాయి. సభను విద్యార్థులు, మేధావులు, పీ డి ఎస్ యు పూర్వ విద్యార్దులు, ప్రజలు అందరూ విజయవంతం చెయ్యాలని కోరుతున్నాం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాల ప్రభావంతో ఉస్మానియాలో పురుడు పోసుకున్న పిడిఎస్ యు(1974 అక్టోబర్ 12 నాటికి) 50 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ విద్యార్థి లోకానికి పిలుపు నిచ్చారు. పిడిఎస్‌యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటా లను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.భాను ప్రసాద్ రాజమండ్రి నగర నాయకులు రోహిత్, నగర కార్యదర్శి దినేష్ నాయకులు పి.డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు రాష్ట్ర నాయకులు ఇల్లా చంద్రశేఖర్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి బీమశంకర్, ఐఎఫ్టియు నాయకులు కె.సూరి బాబు రవణ, అరుణోదయ నాయకులు సుగ్గిరెడ్డి, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కాపవరం మత్స్య సొసైటీ

అధ్యక్షుడిగా కొండేటి ఏకగ్రీవం

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: కోరుకొండ మండలం కాపవరం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులుగా కొండేటి ధర్మరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎమ్ జగన్నాథ రెడ్డి తెలిపారు. బుధవారం కాపవరం సచివాలయంలో ఎన్నికల అధికారి జగన్నాథరెడ్డి ఆధ్వర్యంలో మత్స్యశాఖ సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులుగా కొండేటి ధర్మరాజు, ఉపాధ్యక్షులుగా పులిదిండి వెంకటేశ్వర్లు, సెక్రటరీగా మట్టాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు గుండుపల్లి వెంకటకృష్ణ, కొండేటి నాగేశ్వరరావు, కాటే వెంకటేశ్వర్లు, గుండుపల్లె స్వామి, పులిదిండి వెంకన్న, గుండుపల్లి వెంకట శ్రీనివాస్, సబ్బితి అక్కయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం మత్స్య శాఖ సొసైటీ సభ్యులు, నూతన కమిటీని అభినందిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కొండేటి ధర్మరాజు మాట్లాడుతూ మత్స్యశాఖ సొసైటీ ఎన్నిక ఏకగ్రీవంగా కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తెలగంశెట్టి శ్రీనివాస్, వల్లేపల్లి దుర్గారావు తదితరులు సొసైటీ ఎన్నిక ఏకగ్రీవంగా కావడానికి ఎంతగానో శ్రమించారని, తెలుగుదేశం పార్టీకి రానున్న మత్స్యశాఖ సొసైటీ ఎన్నికలకు ఇదే స్ఫూర్తిదాయకం కావాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్.ప్రసాదమూర్తి, పి.కామరాజు, ఎం. సురేష్‌కుమార్, వి.కృష్ణారావు, ఎం.బ్రహ్మానందం, సెక్రెటరీ అన్వర్, సచివాలయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రాంపుల్లో అధికారుల ఆమ్యామ్యాలు

- అటకెక్కుతున్న ప్రభుత్వ ఆశయం
- సొమ్ములిస్తేనే లారీలకు త్వరగా లోడింగ్

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత ఇసుక విధానానికి పక్క ప్రణాళికలకు శ్రీకారం చుట్టి పంపిణీ సాగిస్తుంది. ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు ఆయా గ్రామాల్లోని సచివాలయానికి వెళ్లి ఆన్లైన్ ద్వారా ఉచిత ఇసుకను నమోదు చేయించుకుని ఆన్లైన్ ద్వారా నగదును చెల్లిస్తున్నారు. అయితే రాజమహేంద్రవరంలో కొన్ని ఇసుక ర్యాంపుల వద్ద లారీలకు త్వరగా ఇసుక లోడ్ చేయాలంటే అధికారులకు అమ్యామ్యాలు అందించవలసిందేనని, అవన్నీ కలిపి ఇసుక కొనుగోలుదారులపై మోపడంతో వారు గగ్గోలు పెడుతున్నారు. కొంతమంది లారీ డ్రైవర్లు ఇసుక లోడింగ్ చేస్తున్నవారికి చేతులు తడిపిన సొమ్ములు ఇస్తే కానీ కుదరదు అంటూ వాగ్వాదానికి దిగుతున్నారు. దీంతో చేసేది లేక ఇసుక కొనుగోలుదారులు గొల్లుమంటూ సొమ్ములు చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ఎంత పకడ్బందీగా నియమ నిబంధనలు పెట్టిన ఆమ్యామ్య అధికారుల ఆగడాలు మాత్రం ఆగడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఉచిత ఇసుక పంపిణీ విధానంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వంటి అధికారుల అక్రమాలకు పాల్పడ వద్దంటూ గట్టి హెచ్చరికలు చేస్తున్న, అక్రమార్కుల మాత్రం అధికారుల ఆదేశాలను సైతం అతిక్రమిస్తూ లారీల యాజమాన్యం వద్ద వసూళ్ల పర్వం సాగిస్తున్నారని, దీంతో ప్రజలపై అదనపు భారం పడకతప్పదని లారీ యాజమాన్యం కూడా వాపోతోంది. అదేవిధంగా సచివాలయంలో ప్రజలకు ముతక (గండర్) ఇసుక నమోదు చేయిస్తున్న, మెత్తటి ఇసుక వస్తుందని దీంతో కొన్ని కట్టడాలకు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. నిరుపేదప్రజాలపై భారాన్ని తగ్గించాలని వేడుకుంటున్నారు. అదే విధంగా మెత్తటి ఇసుక, ముతక ఇసుక విధానం కూడా సాధ్యమైనంత వరకు అమలు అయ్యేటట్లు చూడాలని కోరుతున్నారు.

బిజెపి సభ్యత్వ నమోదులో జిల్లాలో రెండో స్థానం

నీరుకొండ వీరన్న చౌదరి

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో రాజానగరం నియోజకవర్గం తూర్పు గోదావరి జిల్లా స్థాయి ద్వితీయ స్థానంలో నిలిచిందని పార్టీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి తెలియ జేశారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సహకారంతో ప్రజలు భారతీయ జనతా పార్టీ పట్ల మొగ్గు చూపుతు న్నారని చెప్పారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరి నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు 19 వేల 440 మంది సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు దీంతో రాజానగరం నియోజకవర్గం జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. సహకరించిన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మండల శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు మహిళ నాయకులు బిజెపి అనుబంధ కమిటీ నాయకులు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

కొనసాగుతున్న నిరవధిక దీక్ష

గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్: గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో కాలుష్యకారక ఇథనాల్ ఫ్యాక్టరీని మూసేయాలంటూ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జి మరోతి శివగణేష్, ఉద్యమకారుడు పాఠంశెట్టి సూర్యచంద్రలతో కొనసాగుతున్న నివరధిక దీక్ష కొనసాగుతుంది. ఈ దీక్ష బుధవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ఈ దీక్షకు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున సంఘీభావం తెలుపుతున్నారు. రాజమహేంద్రవరం నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిపై బైటాయించి వారు నిరసన తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ కన్నీటి పర్యంతమయ్యారు. కంపెనీని ముట్టడించే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కార మార్గాన్ని చూపాలని కోరారు. గుమ్మళ్ళదొడ్డిలో నిర్వహిస్తున్న నివరధిక దీక్షా శిబిరాన్ని బుధవారం కాలుష్య నివారణ బోర్డు అధికారులు సందర్శించారు. కంపెనీ వల్ల గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్య లను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జిల్లా కాలుష్య నివారణ బోర్డు ఇంజినీర్ రామచంద్ర రావు, ఇన్‌ఛారజజిల్లా పరిశ్రమల అధికారి పి.ప్రదీప్‌కుమార్ ఈ బృందంలో ఉన్నారు.

కుటుంబంతో కల్సి చూసే వైవిధ్య సినిమా 'క'

సస్పెన్స్ తో సహా అన్ని హంగులు ఉన్న మూవి
31న దీపావళి కానుకగా అన్ని థియేటర్లలో విడుదల
హీరో కిరణ్ అబ్బవరం, నిర్మాత గోపాలకృష్ణారెడ్డి వెల్లడి
సినిమా ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రిలో యూనిట్ సందడి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: వర్ధమాన కథా నాయకుడు కిరణ్ అబ్బవరం నటించిన 'క' మూవీ చిత్ర యూనిట్ రాజమండ్రిలో సందడి చేసింది. సుజిత్ అండ్ సందీప్ దర్శకత్వం వహించిన యాక్షన్ థ్రిల్లర్ ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం, తన్వి రామ్, నయన్ సారిక ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. అనపర్తికి చెందిన నిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డి శ్రీ చక్ర ఎంటర్టైన్ మెంట్స్ పేరుతో నిర్మించిన ఈ సినిమా దీపావళి కానుకగా ఈనెల 31వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా బుధవారం సాయంత్రం స్థానిక షెల్టన్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్ర నిర్మాత చింతా గోపాలకృష్ణారెడ్డి, హీరో కిరణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా హీరో కిరణ్ మాట్లాడుతూ తాను నటించిన 9 చిత్రాల్లో క చిత్రం చాలా వైవిధ్యంగా ఉంటుందని, యాక్షన్ సస్పెన్స్ అన్ని హంగులతో తీసిన ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్న టాక్ వచ్చిందన్నారు. పాన్ ఇండియన్ లెవెల్లో క మూవీ విడుదల కాబోతోందన్నారు. రాజమండ్రి వాసులు, తనను బాగా ఆదరిస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేసారు. కుటుంబ సమేతంగా చూడతగ్గ ఈ చిత్రాన్ని పండగవేళ అందరూ తిలకించి ఎంజాయ్ చేయాలనీ కోరారు. కొత్త డైరెక్టర్లు అయిన సుజిత్, సందీప్ సోదరులు, మూడేళ్ళుగా ఈ కథ రాసుకుని ఎదురుచూస్తున్నారని, అనుకున్నట్టుగానే ఈ చిత్రం బాగా వచ్చిందని హీరో కిరణ్ అన్నారు. మరో మూడు సినిమాల్లో నటించనున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కర్ణాటకలో ఎక్కువ భాగం తీశామని, అలాగే సెట్స్ వేసి ఖర్చుకు వెనుకాడకుండా నిర్మాత గోపాలకృష్ణారెడ్డి సినిమా తీసారని హీరో కిరణ్ చెప్పారు. చిత్ర నిర్మాత గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేవలం కథను నమ్ముకుని లాభ నష్టాలతో సంబంధం లేకుండా తీసిన 'క' సినిమా టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోందని గుర్తుచేశారు. సినిమా అంచనాకు తగ్గట్టుగానే వచ్చిందని, ఆయన అన్నారు అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సినిమా వినోదం పంచుతుందని ఆయన అన్నారు. అక్టోబర్ 31న చిత్రం విడుదలవుతుందని అందరూ ఆదరించాలని కోరారు. రేపు ట్రైలర్ విడుదల కాబోతోందని తెలిపారు.

సినీ వాయిస్

చీరందంలో షేక్ చేసిన షాకింగ్ బ్యూటీ!

బాలీవుడ్ బ్యూటీ ఫాతిమా షనా షేక్ సుపరిచితమే. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ 'దంగల్' సినిమాతో దేశమంతా ఫేమస్ అయింది. ఆ ఒక్క పాత్ర ఫాతిమా బాలీవుడ్ కెరీర్ నే మార్చేసింది. గీతా ఫోగాట్ పాత్రలో అమ్మడు అభినయించిన తీరు గొప్ప పేరును తీసుకొచ్చింది. ఆ పాత్రలో ఫాతిమా సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ ఎన్నో ప్రశంసలు తెచ్చి పెట్టింది. ఆ సినిమా తర్వాత నటిగా బిజీ అయింది. అంతకుముందు మెయిన్ లీడ్స్ లో కొన్ని సినిమాలు చేసినా..ఏ సినిమా తీసుకురాని గుర్తింపు దంగల్ తీసుకొచ్చింది. ఆ రకంగా ఫాతిమ కెరీర్ లో దంగల్ ఓ గొప్ప చిత్రంగా నిలిచిపోయింది. ఇప్పటికీ అదే క్రేజ్ తో అవకాశాలు అందుకుంటుంది. కానీ ఆ రేంజ్ సక్సెస్ మాత్రం రావడం లేదు. థగ్స్ ఆఫ్ హిందుస్తాన్‌లుడో సురాజ్ పే మంగల్ బారీ అజీబ్ దస్తాన్స్ థార్ లాంటి సినిమాలు చేసినా కలిసి రాలేదు. గతేడాది రిలీజ్ అయిన సామ్ బహదూర్ మాత్ర ఊరటనిచ్చిన చిత్రంగా నిలిచింది. వీటన్నింకటే ముందే అమ్మడు టాలీవుడ్ లో నువ్వు నేను ఒకటవుదాం అనే చిత్రంలో నటించింది. ఆ సినిమా సక్సెస్ అయి తెలుగులో అవకాశాలు వచ్చి ఉంటే ఇక్కడే ఉండేదేమో. కానీ అలా జరగలేదు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం రేర్. అప్పుడప్పుడు ఫోటోలు పోస్ట్ చేసినా? పద్ధతైన ఫోటోలతోనే మెప్పించే ప్రయత్నం చేస్తుంది. అమ్మడు గ్లామర్ షోకి దూరంగా ఉంటుంది. చాలా రేర్ గానే స్కిన్ షో చేస్తుంది. తాజాగా ఫాతిమా చీరందంలో తళుకులీనింది. లైట్ పింక్ బ్యాక్ గ్రౌండ్ ని మ్యాచ్ చేస్తూ క్రీమ్ కలర్ సారీలో ఒదిగిపోయింది. షోల్డర్ లెజ్ బ్లౌజు సొగసైన ఫోజులిచ్చింది. చెవులకు దిద్దులు ధరించింది అమ్మడి మ్యాకప్ అలకంరణ ప్రతీది మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఈసారి మాత్రం కాస్త స్కిన్ షోకి ఛాన్స్ ఇచ్చింది. టోన్డ్ బాడీని హైలైట్ చేసే ప్రయత్నం చేసింది. నడుము ఒంపు సొంపుల్లో యద అందాలతో మైమరిపించింది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

సాలిడ్ కంబ్యాక్ కోసం ఫ్యాన్స్ వెయిటింగ్..!

ఎలాంటి సినిమా నేపథ్యం లేకుండా సినీ పరిశ్రమకు వచ్చి స్టార్ గా ఎదగడం అనేది చాలా పెద్ద రిస్క్ తో కూడుకున్న పని. ఎంత కష్టపడినా ఎంత టాలెంట్ ఉన్నా సరే అనుకున్న రేంజ్ కి వెళ్లడం అంత ఈజీ కాదు. అలాంటి వారిలో ఈమధ్య తెలుగు తెర మీద అద్భుతాలు చేస్తున్న నాని. విజయ్ దేవరకొండ వస్తారు. ముఖ్యంగా పెళ్లిచూపులు సినిమాతో సక్సెస్ అందుకుని అర్జున్ రెడ్డి, గీతా గోవిందం సినిమాలతో యూత్ స్టార్ గా ఎదిగిన విజయ్ దేవరకొండ సంథింగ్ స్పెషల్ అని చెప్పొచ్చు. సినిమాల్లో నటించాలనే కోరికతో చిన్న చిన్న పాత్రలు వేసుకుంటూ వచ్చిన విజయ్ దేవరకొండ స్టార్ అయ్యి ఆడియన్స్ నుంచి అభిమానాన్ని పొందుతున్నాడు. ఐతే ఈమధ్య అతని కెరీర్ లో సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోయినా తన ఇమేజ్ కి మాత్రం ఎలాంటి డ్యామేజ్ జరగట్లేదు.

అందుకే ఇక మీదట మరింత ఫోకస్ తో పనిచేయాలని డిసైడ్ అయ్యాడు విజయ్ దేవరకొండ. ప్రస్తుతం విజయ్ దేవరకొండ గౌతం తిన్ననూరి డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా విషయంలో మేకర్స్ భారీ ప్లానింగ్ లోనే ఉన్నారు. వీడీ12 గా వస్తున్న ఈ సినిమాలో పవర్ ఫుల్ పోలీస్ పాత్రలో నటిస్తున్నాడు విజయ్ దేవరకొండ.

'తండేల్'కే ప్లస్ అవుతుందా?

సంక్రాంతి పండుగ టాలీవుడ్ లో ఎప్పుడూ ప్రత్యేకంగానే ఉంటుంది. స్టార్ హీరోల దగ్గర నుంచి చిన్న మీడియం హీరోల వరకూ.. అందరూ ఛాన్స్ దొరికితే ఈ సీజన్ లో రావాలనే చూస్తారు. రిలీజ్ స్లాట్ కోసం ట్రై చేస్తుంటారు. ప్రతీ ఏడాది మాదిరిగానే 2025 ఫెస్టివల్ కోసం గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాకపోతే ఈసారి పొంగల్ సినిమాలపై క్లారిటీ రావడం లేదు. ఏయే చిత్రాల మధ్య ఫైనల్ గా బాక్సాఫీస్ ఫైట్ ఉంటుందనేది తెలియడం లేదు.

ఇప్పటికైతే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'.. నటసింహం నందమూరి బాలకృష్ణ 'NBK 109' సినిమాలు సంక్రాంతికి విడుదల అవుతాయనే స్పష్టత వచ్చింది. విక్టరీ వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం'.. యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య 'తండేల్' చిత్రాలు కూడా ఫెస్టివల్ రేసులో దిగాలని చూస్తున్నాయి. పొంగల్ సీజన్ లో నాలుగు సినిమాలకు ప్లేస్ ఉంటుంది. కాకపోతే ఒకే బ్యానర్ నుంచి రెండు చిత్రాలు వస్తాయా?, సంప్రదాయ నిర్మాణ సంస్థలు టఫ్ ఫైట్ లో పందేలు వేస్తారా? అనేదే ఆసక్తికరంగా మారింది.



REGD .NO.963/2019
ANDHRA PRADESH FOOTBALL ASSOCIATION
FOUNDER PRESIDENT
SRI KOSARAJU GOPALA KRISHNA & MEMBERS

అక్రమంగా ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్‌ను
అక్రమించుకున్న వైసిపి పెద్దలు

- ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాల కృష్ణ
- అసోసియేషన్ కు నిజ ఓటర్ల జాబితాతో తాజాగా ఎన్నికలు నిర్వహించాలని వినతి
- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి
- మాజీ ఎంపి కోటగిరి శ్రీధర్ అక్రమాలపై విచారణకు డిమాండ్
- మాజీ ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో వివిధ జిల్లాల్లో అక్రమ పద్ధతిలో ఓటర్ల నమోదు
- జాతీయ క్రీడల కోడ్, ఎఐఎఫ్ఎఫ్, శాప్ మార్గదర్శకాలు తుంగలో తొక్కారు
- ఫుట్ బాల్ అసోసియేషన్ పరిణామాలు క్రీడా చరిత్రలో అత్యుత్తమ-కేస్ స్టడీ
- నిజమైన క్రీడా సంఘాలకు జీవం పోయాలని కొసరాజు గోపాల కృష్ణ ప్రభుత్వానికి విన్నపం
- వైసిపి నేతల కబంధ హస్తాల నుండి ఎపి ఫుట్ బాల్ అసోసియేషన్ కు విముక్తి కలిగించాలి

విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్

తమ స్వార్థం కోసం క్రీడా సంఘాలను అక్రమించుకున్న నాటి వైసిపి ప్రభుత్వ పెద్దల ఆగడాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాల కృష్ణ కోరారు. విజయవాడలో బుధవారం నిర్వహించిన పత్రికా విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ కు నిజ ఓటర్ల జాబితాతో తాజాగా ఎన్నికలు నిర్వహించాలని విన్నవించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఈ విషయంలో జోక్యం చేసుకుని నిజ నిర్ధారణ జరపాలని, వ్యవస్థలను పక్కదారి పట్టించి ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా చెలామణి అవుతున్నమాజీ ఎంపి కోటగిరి శ్రీధర్ అక్రమాలపై విచారణ కమిటీ వేయాలని కొసరాజు డిమాండ్ చేసారు. రాజకీయ ప్రమేయంతో గత పాలకుల అనుచరగణం క్రికెట్, ఫుట్‌బాల్ తదితర క్రీడా సంఘాలను బలవంతంగా ఆక్రమించిందని, అయితే క్రికెట్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించి నూతన నాయకత్వానికి బాధ్యతలు అప్పగించటం అభినందనీయం అన్నారు. ఇదే తీరుగా తమ అసోసియేషన్ ను సైతం వైసిపి నేతల కబంధ హస్తాల నుండి విముక్తి కలిగించాలని సిఎంను వేడుకున్నారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్ లు శాప్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వం లేకుండానే వివిధ జిల్లాల్లో దొంగ సొసైటీ రిజిస్ట్రేషన్‌లను నమోదు చేసారు. ఆరుగురు వ్యక్తులు (కోటగిరి శ్రీధర్ సిబ్బంది) ఏడు జిల్లాల ఫుట్‌బాల్ అసోసియేషన్‌లతో పాటు, "ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ ఫెడరేషన్"లో సభ్యులుగా చేరిపోయారు. నిజానికి కోటగిరి శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు ఎటువంటి సంబంధం లేని వ్యక్తిగా పేర్కొంటూ ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ 14.04.2022, 27.04.2022 తేదీల్లో రెండు లేఖలు జారీ చేసింది. తిరుపతిలోని ఒక హొటల్‌లో అక్రమంగా సమావేశాలు ఏర్పాటు చేసి, ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని ఫెడరేషన్ స్పష్టం చేసింది. మాజీ ఎంపీ మిథున్ రెడ్డి సహకారంతో ఆరుగురు కోటగిరి సిబ్బంది వివిధ జిల్లాల్లో అక్రమ పద్ధతిలో ఓటర్లుగా నమోదై, కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికయ్యారు. జాతీయ క్రీడల కోడ్, ఎఐఎఫ్ఎఫ్, శాప్ మార్గదర్శకాల ప్రకారం ఈ జిల్లాల ఫుట్‌బాల్ అసోసియేషన్స్ పేరిట జరిగిన సొసైటీ రిజిస్ట్రేషన్‌లు ఎంతమాత్రం చెల్లుబాటు కావు. ఇదే విషయాన్ని శాప్ సైతం, 27.07.2021 నాటి తన ఉత్తర్వులనే ఉటంకిస్తూ కొసరాజుకు పంపిన ఆర్టిఐ సమాచారంలో ధృవీకరించింది. కేవలం అధికార మదంతో వ్యవస్థాపక సభ్యులను బెదిరించి, జరుగుతున్న అక్రమాలపై నాడు పెదవి విప్పే ధైర్యం కూడా లేకుండా చేసారు. నిజానికి కడప జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌లో డేనియల్ ప్రదీప్ సభ్యుడు కాదు. ఆ జిల్లా సంఘం ఉనికిలో లేదు. ఇక్కడే అక్రమాలకు తెరలేచింది. ఎవ్వరూ ఊహించని విధంగా సొసైటీ రిజిస్ట్రేషన్ నెం 67/2022తో "నల్లపోచమ్మ తల్లి సేవా సంఘం" పేరిట ఉన్న ఒక సంస్థను జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ గా చూపారు. ఏఐఎఫ్ఎఫ్ పరిశీలకుడితో సహా, హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిని సైతం తప్పుదోవ పట్టించి కడప జిల్లా సభ్యునిగా ఓటు వినియోగించుకుని, అసోసియేషన్ పదవిని దురాక్రమణ చేసి, డేనియల్ ప్రదీప్ ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేశారు. మరీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే తెలంగాణ రిజర్వ్ పోలీసు విభాగంలో పని చేస్తున్న విజయ్‌కుమార్ అనే వ్యక్తిని ఓటర్ల జాబితాలో కర్నూలు జిల్లా కార్యదర్శిగా చూపారు. కోటగిరి శ్రీధర్ యొక్క క్రిమినల్ గ్యాంగ్ అవకతవకలు అన్ని ఇన్ని కావు. కర్నూలు, నెల్లూరు, గుంటూరు, తిరుపతి, కృష్ణా జిల్లాల ఫుట్‌బాల్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్లలో కూడా భారీగా అవకతవకలు జరిగాయి. కోటగిరి శ్రీధర్ పార్లమెంటు సభ్యునిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి, రిజిస్ట్రేషన్ల శాఖను ప్రభావితం చేసి, వివిధ జిల్లా ఫుట్‌బాల్ సొసైటీ రిజిస్ట్రేషన్లను కల్పిత, నకిలీ పత్రాలతో రూపు కల్పించారు. అనంతపురం జిల్లాలో ఇదే తరహాలో మోసం జరిగింది. అనంతపూర్ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ 31/ 1982 రిజిస్ట్రేషన్ నెంబర్ తో రిజిస్టర్ చేయబడింది. మనుగడలో లేని సంఘం పునరుద్దరణ పేరిట పెద్ద డ్రామా ఆడారు. వేణుగోపాల్ ద్వారా పునరుద్ధరణ కోసం 29.03.2023న దరఖాస్తు చేసి ఎటువంటి నిర్దిష్ట కాలపరిమితి లేకుండానే అదే తేదీ 29.03.2023న ఆమోదించారు. అధ్యక్షుడిగా ఎస్. వేణుగోపాల్, కార్యదర్శిగా భాస్కర్ రెడ్డి స్వయం ప్రకటిత జిల్లా కార్యవర్గంగా ఏర్పడ్డారు. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే భాస్కర రెడ్డి అంతకు ముందే 2023 మార్చి 16 న మృతి చెందారు. చనిపోయిన వక్తికి కార్యవర్గంలో స్దానం కల్పించిన ఘనత కోటగిరి, మిధున్ రెడ్డిలదే. అనంతరం ఎస్.వేణు గోపాల్ ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా నమోదు చేయించుకున్నారు. ఎన్నికల కోసం పర్యవేక్షక అధికారిగా నియమించబడిన రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తిని "మిస్లీడ్" చేసింది. ఈ ఫ్రాడ్ రిజిస్ట్రేషన్‌ల వివరాలన్నీ ఒకటిన్నర సంవత్సరాల క్రితం శాప్ కి ఇమెయిల్ రూపంలో పంపినప్పటికీ నాటి అధికారులు ఎవ్వరూ న్యాయం వైపు నిలవలేదు. ఎంపీగా కోటగిరి శ్రీధర్, సాప్ సభ్యుడిగా ఉన్న డేనియల్ ప్రదీప్ అందరినీ ప్రభావితం చేశారు. ఈ అక్రమాలపై వ్యవస్థాపక అసోషియేషన్ మెయిల్స్ రూపంలో పోరాటం చేస్తూనే ఉందని, ఆ డేటాను బయటపెట్టించగలిగితే మొత్తం వివరాలు బయటకు వస్తాయని కొసరాజు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ అసోసియేషన్ లో జరిగిన పరిణామాలు రాష్ట్ర, భారతీయ క్రీడల చరిత్రలో అత్యుత్తమ-కేస్ స్టడీగా నిలుస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా కొసరాజు స్పష్టం చేసారు. విశాఖపట్నం, మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, బాపట్ల వంటి ఇతర జిల్లాల ఫుట్‌బాల్ అసోసియేషన్లకు ఆఫీస్ బేరర్లుగా ప్రకటించుకున్న కోటగిరి శ్రీధర్ మాజీ - ఎంపీ ఏలూరు, నీలాద్రి వెంకట కుమార్ - నిడదవోలు, కె. రాజేష్ - జంగారెడ్డి గూడెం, వి. హరికృష్ణ -భీమవరం, వి. రవితేజ - విజయనగరం, వి. రాజశేఖర్ - నిడదవోలు, విజయకుమార్ - తాడేపల్లిగూడెంలు అంతా ఒకే జిల్లాకు చెందినవారు. కేవలం కోటగిరి శ్రీధర్ తో సహా ఏడుగురు వ్యక్తులు రెండు లేదా అంతకంటే ఎక్కువ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్‌లలో సభ్యులుగా ఉన్నారు. చట్టవిరుద్ధ ఫుట్‌బాల్ సమాఖ్య సభ్యులు కూడా కొనసాగారు. సాధారణంగా ఫెడరేషన్ అనే పదం జాతీయ స్థాయి సంఘాలకు ఉంటుంది. వీరు అందుకు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ఫుట్ బాల్ ఫెడరేషన్ ఏర్పాటు చేసారు. ఎపి రగ్బీ అసోసియేషన్ కార్యదర్శిగా కూడా ఉన్న రామాంజనేయులు ఫుట్ బాల్ అసోసియేషన్లో ఓటరుగా ఉండటం ఒక వింత. అదే క్రమంలో నెల్లూరు, కడప, గుంటూరు, కృష్ణా జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్లలో జరిగిన అవకతవకలకు కొదవ లేదు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌లోకి కోటగిరి శ్రీధర్, అతని బృందం చేసిన అక్రమ ప్రవేశాన్ని నిలుపుదల చేయించి నిజమైన క్రీడా సంఘాలకు జీవం పోయాలని కొసరాజు గోపాల కృష్ణ ప్రభుత్వానికి విన్నవించారు. ఈ విలేకర్ల సమావేశంలో అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రాయిడు నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నెల్లూరు దీపక్ రాజ్, దత్తారావు, ఎన్ టి ఆర్, కృష్ణా జిల్లాల అధ్యక్షులు మోటూరి సుబ్బరాజు, అనందలాల్ , విఎస్ఎస్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
కెరీర్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarueedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com